# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 3, మార్చి 2024 | 16 పేజీలు




## స్ఫూర్తి ప్రదాత మాజీ స్పీకర్ దూదిళ్ల శ్రీపాదరావు

సర్పంచ్ నుండి స్పీకర్‌గా ఎదిగిన మహానేత

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

16లో...





## రేపటి నుండి జవాబు పత్రాలు

# మూల్యాంకనం

- నాలుగు విడతలుగా మూల్యంకనం
- ముందుగా సంస్కృతం జవాబు పత్రాలు మూల్యాంకనం
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- నల్లగొండలో మూల్యాంకన కేంద్రం

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఒకవైపు ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. మరోవైపు రేపటి నుండి ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తూ అదే తరహాలో మూల్యాంకనంలో కూడా ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా మూల్యాంకనం చేసేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నల్లగొండ జిల్లా కేంద్రంలో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల నుండి జవాబు పత్రాల మూల్యాంకనానికి లెక్చరర్‌లు, అధికారులు నల్లగొండకు వెళ్ళాల్సి ఉంటుంది.

2 లో..



## రామమందిర నిర్మాణమే రామ రాజ్యస్థాపనకు నాంది

స్వామి దయానందుడి రచనలు యువతకు ఆదర్శం

ప్రఖ్యాత యోగ గురువు రాందేవ్ బాబా



**నల్గొండ, మార్చి2, ప్రభాతవార్త:** స్వామిదయానందుడి రచనలను నేటి యువత అధ్యాయనం చేయాలని,భారతీయ గురుకులలో బోధన చేయుటకు ముందుకు రావాలని ఆర్యసమాజ్ 100 సంవత్సరాల వేడుకల్లో ప్రఖ్యాత యోగ గురువు రాందేవ్‌బాబా పాల్గొని మాట్లాడారు. శనివారం ఆర్యసమాజం నల్గొండ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్యప్రతినిధి సభ తెలంగాణ సౌజన్యంతో మహర్షి దయానంద సరస్వతి ద్విశత జన్మజయంతి వేడుకల్లో పాల్గొనడానికి నల్గొండకు విచ్చేసి ఆయన మాట్లాడుతూ రామమందిర నిర్మాణమే రామరాజ్యస్థాపనకు నాంది అని పేర్కొన్నారు. దీంతో దేశమంతా రామమయం అయిందన్నారు. అసదుద్దీన్ ఓవైసీ ఎంత ఎక్కువ మాట్లాడితే ప్రధాని మోదీకి అంత లాభమని, ఓవైసీ బిజేపి బీటి అని ప్రచారం ఉందని అది నేను చెప్పడం లేదని అన్నారు. ఓవైసీతో బిజేపికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.

2వ పేజీలో...



## భువనగిరి బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

బీజేపీ ప్రకటించిన మొదటి లిస్టులో స్థానం దక్కించుకున్న బూర

భువనగిరి నుండి మూడవసారి ఎంపీ బరిలోకి దిగుతున్న బూర

**భువనగిరి ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో బీజేపీ పార్టీ దేశవ్యాప్తంగా 195 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. అందులో 9 మంది తెలంగానలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మొదటి లిస్టులోనే భువనగిరి అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేరును ప్రకటించారు.

2వ పేజీలో...

## తెలంగాణలో

# ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి 11న ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- స్థలం ఉంటే 5లక్షల సహాయం లేకుంటే స్థలంతో పాటు 5లక్షలు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లు
- నెరవేరనున్న పేదల సొంత ఇంటి కల

వివరాలు 2 లో..



**నల్గొండ, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేదలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఇండ్లు తప్ప కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గూడు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నేరవేరాక పోగా పేదలు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసి ఎదురుచూసి వేసారిపోయారు.కాగా ఎన్నికల ముందు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.అందుకు అవపరమైన ఏర్పాట్లు చేయాలని శనివారం అధికారులను ఆదేశించారు.

# రేపటి నుండి జవాబు పత్రాలు మూల్యాంకనం

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ ఏడాది మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో మూల్యాంకన కేంద్రం మంజూరుకు అధికారులు ఆసక్తి చూపలేదు. ఈ క్రమంలో నల్లగొండకు వెళ్ళి జవాబు పత్రాల మూల్యాంకనం చేయకతప్పదు. ఒక్కొక్క జవాబు పత్రం మూల్యాంకనం చేసినందుకు గాను రూ.23.95 చెల్లిస్తారు. ఒక్కొక్క లెక్చరర్ రోజుకు 30 జవాబు పత్రాలను దిద్దాల్సి ఉంటుంది. ఉదయం 15 జవాబు పత్రాలు, మధ్యాహ్నం మరో 15 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఈ నెల 4న సంస్కృతం సబ్జెక్టు జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. ఆ తరువాత మిగిలిన సబ్జెక్టుల మూల్యాంకనం చేపట్టనున్నారు. వృత్తివిద్యాకోర్సులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం హైద్రాబాద్‌లో నిర్వహిస్తారు. లెక్చరర్‌లు హైద్రాబాద్‌కు వెళ్ళి జవాబు పత్రాలను దిద్దాల్సి ఉంటుంది. వృత్తివిద్యా కోర్సుల్లో ముందుగా జీఎఫ్‌సీ జవాబు పత్రాల మూల్యాంకనంతో ప్రారంభించనున్నారు. లెక్చరర్‌లకు ట్రావెలింగ్ అలెవెన్స్, డీఏ కూడా చెల్లించనున్నారు. మొదటి రోజు మూల్యాంకన కేంద్రంలో రిపోర్టు చేయగానే మూల్యాంకనం అనంతరం రిలీవ్ అయ్యే రోజు టీఏ చెల్లిస్తారు. కేవలం రెండు రోజుల టీఏ మాత్రమే చెల్లించనున్నారు. డీఏ కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు చెల్లించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మూల్యాంకనం నాలుగు విడుతలుగా జరగనుంది. ఈ నెల 16, 20, 22, 24వ తేదీలలో మూల్యాంకనం చేయనున్నారు. మొదటి విడతలో ఇంగ్లీష్ పేపర్ 1 అండ్ 2, తెలుగు 1అండ్ 2 , హిందీ 1 అండ్ 2, గణితం 1ఏ, 1బీ మరియు 2ఏ, 2బీ, పొలిటికల్ సైన్స్ 1 అండ్ 2 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయనున్నారు. రెండవ విడతలో భౌతికశాస్త్రం 1 అండ్ 2, అర్థశాస్త్రం 1 అండ్ 2 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయనున్నారు. మూడవ విడతలో రసాయన శాస్త్రం 1 అండ్ 2, కామర్స్ 1అండ్2 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయనున్నారు. నాలుగవ విడతలో చరిత్ర 1 అండ్ 2, బోటనీ 1 అండ్ 2, జువాలజీ 1 అండ్ 2 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. నాలుగు విడుతలుగా మూల్యాంకనం చేసిన అనంతరం జవాబు పత్రాలను హైద్రాబాద్ ఇంటర్‌మీడియట్ బోర్డుకు పంపనున్నారు. ఆ తరువాత ఫలితాలను విడుదల చేయనున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ సారి మూల్యాంకనాన్ని సాధ్యమైనంత తొందరలో పూర్తి గావించి ఫలితాలను సకాలంలో ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.

**ఇంగ్లీష్ పరీక్షకు 7,300ల మంది విద్యార్థులు హాజరు**

సూర్యాపేట జిల్లాలోని 32 ఇంటర్‌మీడియట్ పరీక్షా కేంద్రాల్లో ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 7300ల మంది విద్యార్థులు శనివారం హాజరయ్యారు. జనరల్ కోర్సుల్లో 6,143 మంది విద్యార్థులకు గాను 5931 మంది పరీక్షకు హాజరు కాగా 212 మంది గైర్హాజరు అయ్యినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కృష్ణయ్య తెలిపారు. వృత్తివిద్యా కోర్సుల్లో 1,499 మంది విద్యార్థులకు గాను 1369 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా .. 130 మంది గైర్హాజరు అయ్యినట్లు తెలిపారు. మొత్తంగా 7642 మంది విద్యార్థులకు గాను 7300ల మంది పరీక్షకు హాజరు కాగా 342 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఎక్కడ మాస్ కాపియింగ్ కేసులు నమోదు కాలేదన్నారు. పకడ్బందీగా పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు.

# రామమందిర నిర్మాణమే రామ రాజ్యస్థాపనకు నాంది



మొదటి పేజీ తరువాయి

తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు సామాజిక సేవ కోసమే కాని వ్యాపార ధోరణితో కాదని తెలిపారు. భారతీయ సంస్కృతిలో రెండు రకాలైన సంవిధానాలు గలవని వాటిలో ఒకటి రాజకీయపరమైనది. రెండవది సనాతన భారతీయ రాజ్యాంగమన్నారు. భారత రాజ్యాంగ మూలాల్లో స్వామి దయానంద సరస్వతి మూలాలు ఉన్నాయన్నారు. దయానందుడు రాసిన సత్యార్థ ప్రకాష్ గ్రంథ ప్రేరణతో అనేక మంది స్వతంత్ర సంగ్రామంలో జాతీయ నాయకులు ఉద్యమ బాట పట్టారని పేర్కొన్నారు. మన అందరి గురువు దయానందుడి పురుషార్థం వల్లనే దేశ సంస్కృతిలో అనేక సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు. మన రాజ్యాంగంలో స్వామి దయానంద సరస్వతి సిద్ధాంతాలే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. జనవరి 22 తర్వాత బాల శ్రీరాముని అయోధ్యలో ప్రతిష్టాపించడం ద్వారా దేశంలో సనాతన ధర్మం ప్రాముఖ్యత పెరిగిందని పేర్కొన్నారు. శ్రీరామనవమి అనంతరం పూర్తిగా రామరాజ్యం ప్రభావం వేగమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికోసం ప్రతిపౌరుడు జాగృతంతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. భారతీయ శిక్షాస్మృతిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించి గొప్ప పనిచేసిందని రాబోయే కాలంలో అందరూ భారతీయ శిక్ష బోర్డును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేద విద్యార్థిని విద్యార్థులకు భారతీయ గురుకులాల్లో బోధన చేయడానికి ముందుకు రావాలన్నారు. నల్గొండ జిల్లాలో ఆర్యసమాజ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలకు తరలివచ్చిన వారికి అభినందనలు తెలిపారు. తాను దేశ వ్యాప్తంగా పాదయాత్రలు చేశానని, నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేయలేదని త్వరలో చేస్తానని వారు అన్నారు. ప్రపంచ దేశాలకు చెందిన వారు ఎవరైనా సరే అయోధ్యలో నిర్మించే గురుకులాలలో వేదాలను పారాయణ యజ్ఞములు స్వామి ప్రణవానంద సరస్వతి, స్వామి ఆర్యవైశ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ నాయకులు విఠల్‌రావు, బి.శివుడు, శ్రీధర్, పటేల్ శివకుమార్, రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్లు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం శ్రీమతి సోనియా గాంధీ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారులు నరేందర్‌రెడ్డిలు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబందించిన మార్గదర్శకాలపై సమిక్షా సమావేశం నిర్వహించారు. అసలైన లబ్దిదారులకు ఈ పథకం అందేలా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశగా 3500ల ఇండ్లను మంజూరి చేయాలని సూచన ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్తింటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షలు అందించనున్నట్లు సీఎం తెలిపారు. దీనికి సంబందించిన నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం సూచించారు. తప్పనిసరిగా ఒక వంటగది టాయిలెట్ ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

# భువనగిరి బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

ముచ్చటగా మూడోసారి భువనగిరి పార్లమెంట్ నుండి ఎంపీగా బూర బరిలోకి దిగుతున్నారు. 2014లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2019లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం ఆ పార్టీకి దూరంగా ఉంటూ బీజేపీలో చేరి పార్టీ టికెట్‌ను దక్కించుకున్నారు. ఈ నేపధ్యంలో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పుట్టినరోజు నాడే పార్టీ టికెట్ అదృష్టంగా భావిస్తున్నట్లు నర్సయ్య గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. భువనగిరి బీజేపీ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను ప్రకటించడం పట్ల ఓబీసీ జిల్లా అధ్యక్షులు డిఎల్ఎన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# మిర్చిమార్కెట్ యార్డును పునఃనిర్మించాలి

**సీజన్ ముగిసేలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**ఖమ్మం, మార్చి2, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** మిర్చి మార్కెట్ యార్డును పునఃనిర్మించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీజన్ ముగిసేలోపే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం హైద్రాబాద్ సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పునఃనిర్మిచుటకు మార్కెటింగ్ వాఖ సంచాలకులు జి.లక్ష్మీబాయి, ఇతర అధికారులతో చర్చించారు. ఖమ్మం మార్కెట్ యార్డ్‌కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు, భవిష్యత్తులో రోజువారి గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించవాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారాపై విషయాలను తెలియజేస్తూ అంచనా వ్యయం గురించి కులంకుశంగా వివరించడం జరిగింది. ప్రస్తుతం ప్రతిరోజు దాదాపుగా 70 నుంచి 80వేల బస్తాల మిర్చి రాబడి మార్కెట్ యార్డ్‌కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నడం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దాదాపు 2లక్షల బస్తాల వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటకం లేకుండా వసతులు కల్పించే విధంగా మార్కెట్‌ని ఆధునీకరించాలని తెలియజేయడం జరిగింది. అన్ని విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్‌ని పూర్తి స్థాయిలో ఆధునిక హంగులతో రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఇతర మార్కెట్ వినియోగదారులు అవసరాలు తీర్చే విధంగా 16.80ఎకరాల విస్తీర్ణంతో పున :నిర్మించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ పున :నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00కోట్లు ఖర్చు అవుతుందని ఇంజనీరింగ్ విభాగం ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి మొదలు పెట్టాల్సిందిగా మంత్రి, అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీ ఆర్థిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని పున :నిర్మాణ పనులు అన్ని ఒకేసారి కాకుండా దశలవారీగా పనులు పూర్తి చేయుటకు కాలపరిధితో కూడిన రోడ్‌మ్యాప్ వేసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కేతేపల్లి, మార్చి 02, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కొర్లపాహడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం ఉల్లాసంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక్కరోజు అధికారులుగా, నాయకులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. అదేవిధంగా పలువురు ఉపాధ్యాయులుగా మారితోటి వారికి పాఠాలు బోధించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఎంఈఓ మేక నాగయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం నర్సిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో అత్యున్నతమైన స్థానంలో స్థిరపడి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కలెక్టర్‌గా జి. రాణి, డిఈఓగా ఏ. పుణ్యశ్రీ, ఎంఈవో బి.తేజస్విని, హెచ్ఎం సింధు, టీచర్స్‌గా తేజస్విని, శ్రావణి, వరుణ్, జాహ్నవి వ్యవహరించారు.

# రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి

## : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని సమగ్ర అభివృద్ధి చెందేందుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతోనే సాధ్యమౌతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 4,5,6,15 వార్డుల్లో కాంగ్రెస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా అధ్యక్షతన శనివారం కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మండల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెరెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, పందుల



రాజేష్, కేతరాజు అచ్చయ్య, బొజ్జ బుచ్చయ్య, కౌన్సిలర్లు ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, పోలోజు అనిల్‌కుమార్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, యాదయ్య, రావుల స్వామి, బాలగోని వెంకటేశం, శామకూర యాదయ్య, ఇప్ప వెంకటేశం, బత్తుల లింగస్వామి, మాధవాచారి, ఊదరి రాచంద్రం, ఉస్మాన్, మహేష్ తదితరులున్నారు.

# చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్

చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త



రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యగౌడ్ శనివారం పూర్తి స్థాయి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న చింతల దామోదర్‌రెడ్డి పలు అవినీతికి పల్పడినట్లు వైస్ చైర్మన్‌గా ఉన్న చెన్నగోని అంజయ్యగౌడ్ డిసికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టగా అవినీతి రుజువు కావడంతో దామోదర్‌రెడ్డిని పదవీ నుంచి తొలగించారు. వైస్ చైర్మన్‌గా ఉన్న అంజయ్యగౌడ్‌ను పూర్తి స్థాయిలో చైర్మన్‌గా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కొయ్యడ సైదులుగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్; బొబ్బిళ్ల మురళి, రావుల స్వామి, అంతటి బాలరాజు, సందగళ్ల సతీష్, మాధవన్, శేఖర్, భార్గవ్, తడక కిరణ్, ఆవుల ఏసు, చింతల సాయిలు, ఎజాజ్, కొందూరు వెంకన్న, గుండు మల్లయ్యగౌడ్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అంజయ్యగౌడ్‌ను ఘనంగా సత్కరించారు.

# రాజకీయంగా ఎదుర్కొనలేకనే నాపై కుట్ర : చింతల దామోదర్‌రెడ్డి

చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త

చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్‌గా తాను పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రూ.లక్షలతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని సింగిల్‌విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సహకార సంఘంలో మొత్తం 13 మంది ఉన్న పాలకవర్గంలో తమ పక్షాన 12 మంది ఉన్నారని, వారి సహకారంతో దాతల సహకారంతో రూ.67 లక్షలతో ఆడిటోరియం నిర్మాణం చేపట్టామన్నారు. అదనపు సిబ్బందికి డిసిసిబి అకౌంట్ నుంచి వారికి చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. రాజకీయంగా తనను



దెబ్బతీయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ తనకు తప్పుడు నోటీసులు జారీ చేసి పదవి నుంచి సస్పెండ్ చేయించారన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు తదితరులున్నారు.

# ప్రతిష్టకై ధ్వజస్తంభాల ఏర్పాటు

కోదాడ రూరల్, ప్రభాతవార్త:



పట్టణంలో ఏడు దశాబ్దాలుగా పట్టణ పరిసర ప్రాంత పూజలందుకుంటున్న శ్రీ కోదండరామ స్వామి బోలా లింగేశ్వర స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి తదితర దేవతా సముదాయంతో కూడిన కోదండ రామాలయం పునర్నిర్మాణము గావించుకుంది. ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఆలయ ధర్మకర్తలు నాగు బండి లక్ష్మయ్య నాగు బండి రంగా నాగ బండి రంగనాదులు తెలిపారు. ఈనెల 16న శోభాయాత్రతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 20వ తేదీన అన్ని దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్టతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. 16 నుండి 20 వరకు పట్టణంలోని నాగు వంటి రామ్మూర్తి నగర్‌లో కళ్యాణార్ధం పలు హోమాలు నిర్వహించబడునట్లు వారు తెలిపారు. అదేవిధంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆధ్యాత్మికవేత్తల ప్రవచనాలు పలువురి కళాకారుల కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిష్ట కోసం తెప్పించిన జీవద్వజస్తంభాలను శనివారం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టకు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. కోదాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 1 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించడంతోనే మునుగోడు ప్రాంతం రాష్ట్రంలో అన్ని ప్రాంతలతో సమానంగా అభివృద్ధి చెందుతుందని చిమిర్యాల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కేసాని రాజు, ఐఎన్‌టియుసి గ్రామ అధ్యక్షులు దౌల గణేష్‌లు కోరారు. శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడుకు సాగునీరు అందించేందుకు శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి కావడంతోనే సాధ్యమౌతుందన్నారు. ఇది రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావడంతోనే సాధ్యమౌతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సుర్వి రాజు, ముప్పిడి అంజయ్య, సుర్వి ముత్యాలు, చెరుకు సత్తయ్య తదితరులున్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీపీ

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:



అనుముల మండలం హజారీగూడెం గ్రామంలో మండల అభివృదిన్ద 15వ ఫైనాన్స్ అభివృద్ధి కింద అంగన్‌వాడీ ప్రహారీ గోడ నిర్మాణ పనులను అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు మండల ఎంపీపీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ జబిన్‌జలీల్‌పాష, షేక్ జానీ, భాస్కర్‌రావు, పోషం శ్రీనివాస్‌రెడ్డి, స్వామివెంకట్‌రెడ్డి, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుంటక సైదిరెడ్డి, కూన్‌రెడ్డి భాస్కర్‌రెడ్డి, కుంటిగొర్ల సతీష్,వంశీ, అహ్మద్ హుస్సెన్, అర్మీ వెంకట్‌రెడ్డి, చీమట నాగయ్య, మోదాల అంజనేయులు, జానపాటి భాస్కర్, శీలం రాజ్‌కుమార్, విజేందర్‌రెడ్డి, గణపతి, వెంకన్న, స్పెషల్ అఫీసర్ సరిత, పంచాయతీ కార్యదర్శి గిరి, అశ వర్కర్ భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# హాలియా నూతన సీఐగా జనార్ధన్‌గౌడ్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:



హాలియా నూతన సీఐగా జనార్ధన్‌గౌడ్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ రాఘవరావు నల్లగొండ డీసీబీకి బదిలీపై వెళ్లగా నల్లగొండ డీసీబీ నుంచి జనార్ధన్‌గౌడ్ హాలియా సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది వారిని సత్కరించారు.

# ఉచిత విద్యుత్ పథకం చారిత్రాత్మకం : జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:



ఉచిత విద్యుత్ పథకం చారిత్రాత్మకం అని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. శనివారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారం భించి 0 బిల్లులను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లా డుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అనేది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సువర్ణ పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు అమావాస్, సర్ధార్‌నాయక్, కిరణ్‌కుమార్, మదన్‌రెడ్డి, విశ్వేశ్వరరావు, స్పెషల్ అఫీసర్, కరెంటు అధికారులు పాల్గొన్నారు.

# సంస్థాన్ యువతి లావణ్యకు ఒకేసారి రెండు ఉద్యోగాలు

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి । ప్రభాతవార్త:** సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మేకని భిక్షపతి కుమార్తె లావణ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జూనియర్ లెక ్చరర్, టిజిటి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చారు. గణిత శాస్త్ర విభాగంగలో ఒకేసారి జూనియర్ లెక్చరర్, టిజిటి ఉద్యోగాలకు ఎన్నికైంది. ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు

నడిగూడెం, మార్చి02, (ప్రభాతవార్త :



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో ఏబీసీడీ వర్గీకరణకు ప్రాణాలు అర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా నాయకుడు పాతకొట్ల ప్రకాష్, నాయకులు నవీన్‌కుమార్ మాట్లాడుతూ .. అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. గ్రామ వీధుల్లో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమంలో అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మిట్టగణపుల మోషె, దున్న రవి, శ్రీకాంత్, శ్యామ్, మహేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతం చేయాలని ర్యాలీ

నడిగూడెం, మార్చి02, (ప్రభాతవార్త :



నేడు నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో, నడిగూడెంలో శనివారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ .. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. తల్లిదండ్రులు, చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లెదవాఖనా డాక్టర్ హరినాధ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

నడిగూడెం, మార్చి2, (ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్ ప్రారంభించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకోని వారి నుండి తిరిగి ధరఖాస్తులను సేకరించేందుకు గాను మండల కేంద్రాల్లో మున్సిపాలిటీలలో ఈ సేవా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గతంలో వచ్చిన ధరఖాస్తుల్లో తప్పులు ఉంటే ఈ కేంద్రాల్లో సవరించుకోవచ్చునని అన్నారు. ఈ నెల 4వరకు అన్ని చోట్ల ప్రజాపాలన సేవా కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ప్రజాపాలన ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఫిబ్రవరి 5 నుండి 15 వరకు జరిగే ఓదెల శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను శనివారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## 20 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

నడిగూడెం, మార్చి02, (ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాల రేషన్‌బియ్యాన్ని శనివారం పట్టు కున్నట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. కే.అచ్చయ్య ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచగా సమాచారం తెలుసుకుని రేషన్‌బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమంగా రేషన్‌బియ్యాన్ని అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

నడిగూడెం, మార్చి02, (ప్రభాతవార్త :



మండలంలోని వేణుగోపాలపురం బృందావనపురం గ్రామాలలో శనివారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.గోపి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. భూసారం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. చీడ పీడల నివారణకు సహజ సిద్ధంగా ద్రావణాలు తయారు చేసి పైర్లపై పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సిరెడ్డి, లింగయ్య, సీతారాములు, శ్రీను, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు కూల్‌డ్రింక్‌లు పంపిణీ

చిలుకూరు, మార్చి2, (ప్రభాతవార్త :



చిలుకూరు మండలంలోని బేతవోలు కనకదుర్గమ్మ జాతర సందర్భంగా మూడు రోజులుగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు చిలుకూరు ఎస్సై రాంబాబు కూల్‌డ్రింక్‌లను అందజేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఎండలో డ్యూటీ చేస్తున్న వారికి ఉపశమనం కోసం అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

మునగాల (ప్రభాతవార్త:



సీనియర్ జర్నలిస్టు, సామాజిక కార్యకర్త గంధం సైదులు మాట్లాడుతూ.. నాలుగు రోజుల క్రితం పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ నారాయణపేట-ఖమ్మం రహదారిపై మోతె అండర్పాస్ వద్ద ఆర్టీసీ బస్సు మన కూలీల ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో ఇప్పటికే ఆరుగురు మృతి చెందారు. మరో 6 మంది వరకు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మనం కూడా చనిపోయిన వారి కుటుంబాలకు, తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ పేద కూలీలకు తమ వంతుగా చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలని కోరుకుంటున్నారు.

## కోదాడ వార్త



## నిరుపయోగంగా ప్రభుత్వ కార్యాలయం

-అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన కార్యాలయం

-బిల్డింగ్‌ను అధికారులు హ్యాండ్ ఓవర్ చేసుకోవాలి



**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల కేంద్రంలో గతంలో వెలుగు ఆఫీస్‌కు కేటాయించిన భవనం, వెలుగు ఆఫీస్ నూతన భవనం, పాత భవనం మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రభుత్వం భవనం ఖాళీగా ఉండటంతో అధికారులు చొరవ తీసుకొని బిల్డింగ్ హ్యాండ్ ఓవర్ చేసుకుని, బిల్డింగ్‌లో యువకులకు ఓపెన్ జిమ్ లేదా ప్రైవేట్ బిల్డింగ్‌లో నడుస్తున్న సిఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

-బిల్డింగ్‌ని అధికారులు హ్యాండ్ ఓవర్ చేసుకోవాలి

-సామాజిక కార్యకర్త గంధం సైదులు

గతంలో వెలుగు ఆఫీస్‌కు కేటాయించిన భవనం నేడు ఖాళీగా ఉండడంతో మందుబాబులకు అడ్డాడా మారింది. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ తీసుకొని యువకులకు ఓపెన్ జిమ్ సెంటర్‌ని లేదా సీఐ కార్యాలయాన్ని ప్రభుత్వ బిల్డింగ్‌లోకి మార్చాలి.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

అనంతగిరి ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మార్చి 3 ఆదివారం పోలియో ఆదివారంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని, అన్ని గ్రామాలలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల వయసు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి చిన్నారుల తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని గ్రామాలలో ఉన్న అధికారులను సమన్వయం చేసుకుంటూ, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ఇట్టి కార్యక్రమాలను నిర్వహించాలని ఆరోగ్య కార్యకర్తలను కోరారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల చిన్నారుల తల్లిదండ్రులు అధిక వివరాల కొరకు ఆరోగ్య కార్యకర్తలను, ఆశా కార్యకర్తలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళావతి, విజయ్‌కుమార్ మహేష్, కృష్ణమూర్తి, శైలజ, శ్రీదేవి, విజయ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామసహాయం శేఖర్‌రెడ్డి వర్ధంతి

### ...ప్రజల హృదయాలలో ఆయన సేవలు పదిలం
### ....ప్రజలతో కలిసి నివాళులర్పించిన సతీమణి

*మునుగోడు,2మార్చి,ప్రభాతవార్త:*

ఎందరో నాయకులు వస్తారు పోతారు కానీ ప్రజల మనసును గెలుచుకుని వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచేది మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామ మాజి సర్పంచ్ దివంగత రామసహాయం శేఖర్‌రెడ్డికి మాత్రమే సాధ్యపడింది. గ్రామంలోని ప్రజలు తమ కుటుంబ సభ్యులుగా భావించి నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ బీద దనిక అనే బేధం లేకుండా ప్రజా సమస్యలు తీరుస్తూ ఎన్నో విధాలుగా సేవలందించిన ప్రజా నాయకుడు దివంగత రామసహాయం శేఖర్‌రెడ్డి మరణించి నేటికి 6 సంవత్సరాలు అవుతున్నా ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాలలో నేటికీ నిలిచిపోయాయి. అలాంటి మహా నాయకుడి వర్ధింతిని శనివారం గ్రామంలో ప్రజలతో కలిసి సతీమణి లలితరెడ్డి ఆయన స్తూపానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజి సర్పంచ్ తాటికొండ సంతోష




సైదులు మాట్లాడుతూ గ్రా మ ఉప సర్పంచ్,సర్పంచ్‌గా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రజల మనోభావాలను తెలుసుకుని వారికి అనుగుణంగా ఉండే నాయకుడని,ప్రజల కష్ట సుఖాలను చూసి తనకు తోచినవిదంగా సహాయాన్ని అందించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే నడిచి గ్రామంలోని ప్రజల సమస్యలను తీర్చే భాగ్యం దక్కిందన్నారు.




## ఫోక్సో కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

*చండూరు రూరల్,2మార్చి,ప్రభాతవార్త:*

ఫోక్సో కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. మర్రిగూడ మండలం దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన సిరికొండ రామకృష్ణ (24) అనే వ్యక్తిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

# పేదలకొరకు పనిచేసిన మహనీయుడు శ్రీపాదరావు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

*డిండి,మార్చి 2, ప్రభాతవార్త*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ శాసనసభ స్పీకర్‌గా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేసిన సేవలు చిరస్మరణీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి ఎమె మ్మెల్యే బాలునాయక్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1991-95 కాలంలో శాసనసభ స్పీకర్‌గా పనిచేసినప్పటి సేవలను కొనియాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో వారిచిత్తశుద్ధిని పొగుడుతూ, తెలంగాణ రాష్ట్రం అధికారికంగా జయంతి నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు తాసిల్దార్ తిరుపతయ్య సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా ఆర్ఐ శ్యాంనాయక్,ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిరావు, భాస్కర్ రెడ్డి, సిపిఐ నాయకులు తూము బుచ్చిరెడ్డి,పోల వెంకటేష్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం

*చండూరు రూరల్,2మార్చి,ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించవలసి ఉన్నది. అదికూడా పాఠశాల సమయానికి ముందు, సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తరువాత నిర్వహించాలి. ఇందుకు విరుద్ధంగా జెడ్పీహెచ్ఎస్ చండూరు ప్రధానోపాద్యాయుడు ఎడ్ల భిక్షం కలెక్టర్ ఆదేశాలను బేకాతరు చూస్తూ విద్యార్థులకు సాయంత్రం తరువాత నిర్వహించడంలేదు. ఇట్టి విషయంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## క్రిమి సంహారక మందు సేవించి మహిళ మృతి

*చండూరు రూరల్,2మార్చి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన గొడ్డటి మమత(30) క్రిమిసంహారక మందు సేవించి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...కొండాపురం గ్రామానికి చెందిన గొడ్డటి సునీత గత కొంత కాలంనుండి కడుపునొప్పితో బాధపడుతోంది. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కడుపునొప్పి తట్టుకోలేక క్రిమి సంహారక మందు సేవించి అపస్మారక స్థితిలోకి ఉండగా, కుటుంబ సభ్యులు గమనించి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ మమత మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ కుమార్ తెలిపారు. కాగా మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపనలు

### సంక్షేమపథకాలు అందజేయడమే లక్ష్యం

**డిండి, మార్చి 2, ప్రభాతవార్త;** సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిండి మండల పరిధిలోని కందుకూరు,రామంతాపూర్, వావిల్‌కోల్ నుంచి బ్రాహ్మణపల్లి వరకు సింగరాజుపల్లి,తవకలాపూర్,డిండి,గోనకోల్, ప్రతాప్‌నగర్, గోనబోయినపల్లి జేత్యాతండా గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు ప్రజల చెంతకు చేరేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని



వెంకటేశ్వర రావు, ఎంపీపీ మాధవరం సునీత,ఎంపీటీసీ ఏటి రాధిక కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతి నేని యాదగిరి రావు, రామ్ కిరణ్ శశిధర్‌రెడ్డి, సిపిఐ నాయకులు తూము బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, విజేందర్‌రెడ్డి, ఒపిటిసి శేఖర్‌రెడ్డి,పొలం లక్ష్మణ్ గడ్డమీది సాయి, నరేష్, బాధమోని శ్రీనివాస్ గౌడ్ ,చంద్రయ్య గౌడ్ ,హరిచందు, సాయిబాబా ,పంచాయతీ కార్యదర్శి జంగయ్య ,ఏఈ విజయ ప్రకాష్, పీఆర్ఏఈ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ విజయాన్ని కాంక్షిస్తూ హోమం


*మునుగోడు,2మార్చి,ప్రభాతవార్త:*



భువనగిరి మాజి పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్యగౌడ్ జన్మదినం సందర్భంగా మునుగోడులోని శివరామ క్షేత్ర ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా విజయం సాధించాలని కోరుతూ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు నాగరాజుగౌడ్, మాదగోని నరేందర్‌గౌడ్, బండారు యాదయ్య, కమ్మంపాటి నరసింహ, నీరుడు రాజరామ్ , దేశిడి వెంకన్న, రావుల ఎల్లప్ప. బక్క భాస్కర్, పెరుమాండ్ల రాము, ఎర్పుల నగేష్, దోటి శేఖర్, జక్కల కృష్ణ, ఎండి సాజిద్, మునుగోడి సైదులు, శివ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో మాజి స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

*చందంపేట,2మార్చి,ప్రభాతవార్త:*



మాజి స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకను పురస్కరించకొని శనివారంనాడు చందంపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, నాయబ్ తహసీల్దార్ గోవర్ధన్‌రెడ్డి, ఆర్ఐ షేక్ నజీర్,సీనియర్ అసిస్టెంట్ నిఖిల్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్,రాందాస్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**డిండి, మార్చి 2, ప్రభాతవార్త;** డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ 21 మంది సభ్యులతో గ్రూప్ ఏర్పడి పలువురికి కుటుంబాలకు తమవంతు సహాయం అందజేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం డిండికి చెందిన కాంపల్లి సైదమ్మ మరణించటంతో ఆమె కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్ ,అబ్దుల్ ఖయ్యూమ్,నూనె జనార్దన్, కొంపల్లి వేణుగోపాల్, కొత్ర మధు, గౌస్, గుర్రం శేఖర్, కటికర్ల లింగం,మల్లేష్ ,మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య,నూకం అంజనేయులు, బోల్లె శైలెష్, శ్రీపతి రావు, రమేష్ గోల్డ్, సింగజోగి శివశంకర్(కరెంట్) తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా.... స్వపరిపాలన దినోత్సవం





చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:

చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం ఉల్లాసంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులే ఒక్కరోజు అధికారులుగా, నాయకులుగా అనుకరించి ఆకట్టుకున్నారు. అదేవిధంగా పలువురు ఉపాధ్యాయులుగా మారితోటి వారికి పాఠాలు బధించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశానికి గుండ్రాంపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో అత్యున్నతమైన స్థానంలో స్థిరపడి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థు లకు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్‌గౌడ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపర్తి జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సైదా నాయక్, ఉపాధ్యాయునీలు జయంతి మాల, పుష్పలత, సిఆర్‌పి జయకాంత్, అంగన్వాడీ టీచర్లు పరమేశ్వరి, పావనీల, అంతటి సంపూర్ణ తదితరులు ఎల్గొన్నారు.

**బొంగోనిచెర్వు ప్రాథమిక పాఠశాలలో....**

చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా వివిధ బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహించారు. మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈఓగా అంతటి మణికంఠ, ఏంఈఓగా సిహెచ్ దీక్షిత్, పాఠశాల హెచ్‌ఎంగా ఉమాకాంతి, ఇంగ్లీష్, తెలుగు ఉపాధ్యాయునీలుగా తనుశ్రీ, శ్రావ్య, వ్యాయామ ఉపాధ్యాయుడుగా శివ వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి ప్రధానోపాధ్యాయురాలు కె. ధనలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టాలు దాటి... విజయం సాధించి

చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన చెరుకు కృష్ణయ్య, అండాలు దంపతులు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుమారుడు వెంకన్నను చదివించారు. వెంకన్న తల్లిదండ్రుల కష్టాలు...అర్థిక ఇబ్బందులు చూస్తూ పెరిగారు. సెలవు రోజుల్లో వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబానికి అండగా నిలిచారు. ఉరుమడ్లలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి, చిట్యాలలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్, నల్లగొండలోని ఎన్‌జి కళాశాలలో డిగ్రీ , ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ బిఎడ్ పూర్తి చేసిన ఆయన 2023లో గురుకుల ఉద్యోగాల భర్తికి ప్రకటన వెలువడటంతో సన్నద్ధమైన, ఆగస్టులో పరీక్ష రాశారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో టిజిటి మరియు జూనియర్ లెక్చరర్ (జెఎల్) ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. చిన్నతనం నుండే చదువుపై మక్కువ చూపించే వెంకన్నకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా తోడవడంతో పోటీ పరీక్షలకు సన్నద్ధమైన ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన వెంకన్నను తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

## ఉమామహేశ్వర శివాలయం పున:నిర్మాణ నూతన కమిటి ఎన్నిక

చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని పురాతన ఉమామహేశ్వర శివాలయం పున: నిర్మాణ నూతన కమిటిని గ్రామ పెద్దలు సమక్షంలో శనివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఉప్పల రవీందర్, అధ్యక్షుడిగా ఏర్పుల నర్సింహా, ఉపాధ్యక్షుడిగా మోర రాములు, కార్యదర్శిగా నీలకంఠం నరేష్, కోశాధికారులుగా నారాయణ, మధుసూదన్‌గుప్తా, పురోహితుడిగా ఏలేశ్వరం అమ్రేష్, సభ్యులుగా తెలుసూరి సైదులు, ఏర్పుల కృష్ణ, సిలివేరు నరసింహ, ఏర్పుల వెంకన్న, జక్కలి వీరమల్లు, కురు సత్తయ్య, మైల సత్తయ్య, మర్రి హరీష్ రెడ్డి, సాగర్ల నాగరాజు, గుండెబోయిన నరసింహులను ఎన్నుకున్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి భూమిని



విరాళంగా అందజేసిన దాతలు ఏర్పుల పెద్ద నర్సింహా, ఏర్పుల చిన్న నర్సింహాలకు పలువురు గ్రామస్థులు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## కష్టానికి ఫలితం దక్కింది

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



లక్ష్యాన్ని చేరుకోడానికి ఇష్టంగా కష్టపడితే ఫలితం తప్పక సాధించవచ్చుని నిరూపించింది సాగర్ల వీణ. ఇటీవలి వెలువడిన గురుకుల టిజిటి ఫలితాలలో గణిత విభాగంలో జోన్ టాపర్‌గా నిలిచి ఉద్యోగం సాధించి తన లక్ష్యాన్ని చేరుకున్నారు మండంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సాగర్ల వీణ.ఆమె కృషి పట్టుదలకు తన కష్టం ఫలించి ఉద్యోగాన్ని సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారని ఆమె విజయం పట్ల పలువురు గ్రామస్థులు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బూర నర్సయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, మార్చి 2 ప్రభాతవార్త



బిఎల్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా కేవలం రూ.60 తో 5 లక్షల ఇన్సూరెన్స్ స్థాపించి ఎంతో మంది పేదవారికి ఆసరాగా నిలిచిన భువనగిరి మాజి ఎంపి, 2024 బిజెపి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఆసియాలోనే టాప్ వన్ లాప్రోస్కోపిక్ డా॥ బూర నర్సయ్యగౌడ్ జన్మదినం సందర్భంగా మండలంలోని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టిజి లింగం గౌడ్ ఆయన నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా బూర నర్సయ్య జన్మదిన వేడుకలు

చిట్యాల, మార్చి 02, ప్రభాతవార్త:



బిజెపి లీగల్ సెల్ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్, కన్నబోయిన మహాలింగం, పల్లె వెంకన్న, జయారపు రామకృష్ణ, గంజి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ర్యాలీ

కేతేపల్లి, మార్చి 02, ప్రభాతవార్త:



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కేతేపల్లి మండలంలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అర్చన, సిహెచ్‌ఓ సుందర్, ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఆరోగ్య కార్యకర్త రుక్మ రెడ్డి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొనటం జరిగింది.

## పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, మార్చి 02, ప్రభాతవార్త:



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కేతేపల్లి మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో జరిగిన బండమీది రవి కుమారుడి వివాహ రిసెప్షన్‌కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామానికి చెందిన జడ నాగరాజు కుమార్తె కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# ప్రతీ ఒక్క హక్కు అందరికి చెందాలి

## డీసీసీ రవీందర్

**ప్రభాతవార్త, వరంగల్ :** రాజ్యాంగంలో పొందు పరిచిన విధంగా ప్రతి ఒక్క హక్కు అందరికీ చెందాలని డీసీసీ రవీందర్ తెలిపారు. వరంగల్ న్యాయ సేవాధికార సంస్థ, స్వాతి మహిళ సంఘం (తారస్) సంయుక్తంగా శనివారం నిర్వ హించిన జిల్లా స్థాయి అద్వకసి మీటింగ్‌లో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డీసీసీ రవీందర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలకు సంబం ధించిన హక్కులు వారికి సంబంధించిన అన్ని సామాజిక భద్రతల గురించి, వివిధ ప్రభుత్వ



శాఖల సమన్వయంతో వానికి సకా లంలో అందించే విధంగా న్యాయ సేవాధికారి సంస్థ అందు బాటులో ఉంటుందన్నారు. మహిళల ఆరోగ్యపరమైన అన్ని సౌకర్యాలను సకాలంలో అందిస్తామని న్యాయవాది డాక్టర్ గోపికా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు – చట్టాలు, మహిళల ఆరోగ్య సమ స్యలు, మానవ అక్రమ రవాణ, హెచ్ ఐవీపై అవగహన కల్పించారు. ఈ కార్య క్రమంలో డీఏపీసీఓడీపీఎం స్వప్న మాధురి, పోలీస్, డీఆర్‌డీఏ, భరోసా, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ, సఖి తదితరుల శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టులోని మహిళా సిబ్బందికి ఆటల పోటీలను వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి ప్రారం భించారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహార అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలి

*కలెక్టరేట్(మట్టేవాడ), మార్చి 2 ప్రభాతవార్త :*

మధుమేహ వ్యాధి ఉన్నవారు తినే ఆహారం విషయం, మధుమేహ సంబంధిత విషయాలపట్ల అవగాహన కలిగి ఉండాలని, దనికొరకు ప్రతీ నెల మొదటి ఆదివారం రోజు కేర్ దయాబెటిస్ సెంటర్‌లో దయాబెటిస్ ఎగ్జిబిషన్ అండ్ ఎద్యు కేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు. మధుమేహం ఉన్నవారు కొన్ని జాగ్రత్తలతో సామాన్య జీవితాన్ని గడప



వచ్చునని అన్నారు. మధుమేహం వ్యాధి ఉన్న వారికి ఆహారపు అలవాట్లపై అవగాహన అనేది చికిత్సలో భాగమని తెలిపారు. మధుమేహంపై అవగాహన కలిపించాలనే ఉద్దేశంతో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో డయాబెటిస్ ఉన్నవారికి డైటిషన్ ద్వారా అవగాహన, డెమో నిర్వహించడంతోపాటు ఫిజియోథెరఫిస్ట్ తో వ్యాయామం గురించి వివరించడం జరుగు తుందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనే ప్రజలకు డయాబెటిస్ సంబంధిత పరీక్షలపై 20శాతం డిస్కౌంట్‌తో పాటు ఉచితంగా కిడ్నీ పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త*



భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలను స్థానిక తంగడపల్లిలోని స్టేడియంలో క్రీడాకారుల సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బిజెపి సీనియర్ నాయకులు ఆలె చిరంజీవి, ఉస్కాగుల నాగరాజు, వరగంటి భానుప్రకాష్, రాచకొండ బ్రహ్మచారి, కేతరాజు మహేష్, రావుల సురేష్, బత్తుల రాజు, వర్కాల శివ తదితరులున్నారు.

# రోజురోజుకు పెరుగుతున్న ఎండలు

## పిల్లలు,వృద్దుల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి..

*నడికూడ,ప్రభాతవార్త:*

ఇప్పటి నుండే ఎండలు ముదురుతున్నాయి.పగటి పూట ఉష్ణోగ్రతలు పెరు గుతూ రాత్రి సమయాల్లో వాతా వరణం కొంత చల్ల దనంగా మారుతున్నా గతంలో కంటే కూడా రాత్రి సమ యాల్లో ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోతలు మొదలవుతున్నాయి.ఇప్పటి నుండే ఇండ్లల్లో కూలర్లు వాడాల్సిన అవసరం ఏర్పడుతుంది.మార్చి నెల మొదట్లోనే ఈ తీరుగా ఎండలు దంచి కొడుతుంటే రానున్న ఎప్రిల్,మే నెలల్లో ఏ విదంగా ఉంటుం దోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ సంవత్సరం కొంత ముందు గానే ఎండలు స్టార్ట్ అవడంతో ముందు ముందు ఇంకా ఎండలు ముదిరే అవకాశాలు ఎక్కువగా కనపడుతున్నాయి.రోజురోజుకు ఎండ తీవ్రత పెరుతు న్నందున తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటోంది.తగిన జాగ్రత్తలు తీసుకో కపోతే అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.ముఖ్యంగా డీహైడ్రేషన్‌కు గురి కాకుండా శరీరంలో నీటి శాతం తగ్గకుండా వాటర్ ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి.ఉక్కపోతలో ఉండకుండా చల్లటి వాతా వరణంలో ఉండే విదంగా చూసుకోవాలి.లేకపోతే అస్వస్తతకు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా పిల్లలు,వృద్దులు ఎండ వేడిమికి తట్టుకోలేరు కాబట్టి వారి విషయంలో శ్రద్ద తీసుకోవాల్సి ఉంటోంది.లేకపోతే వారు త్వరగా డీ హైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.త్వరగా పనులను ముగించుకొని మద్యాహ్న సమయం వరకే ఇండ్లలోకి చేరే విదంగా పనులు ముగించుకోవాలి.అంతే కాకుండా రోడ్డు ప్రయాణాలు చేసేవారు కూడా ఇంటి నుండి బయలుదేరేటప్పుడే తలకి కర్చీఫ్,కూలింగ్ గ్లాసెస్,క్యాప్ లాంటివి వెంట తీసుకెళ్లాలి,తప్పనిసరి అయితేనే ప్రయాణాలు చేయడం బెటర్.

# కేయూ బయోకెమిస్ట్రీ విభాగపు అధిపతికి సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :*



కేయూలోని బయో కెమిస్ట్రీ విభాగపు అధిపతి డాక్టర్ కె.మధుకర్‌రావుకు శనివారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి అభినందనలు తెలియచేశారు. ఈసందర్బంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు పదవులు ఇస్తున్న యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొ.తాటికొండ రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ. ప్రసాద్, నాయకులు డా.చిర్ర రాజు, డా.సదాశివ, డా.చీకటి శ్రీనివాస్, డా.మామిడి లింగయ్య, డా.చింతం ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

# పీజీ పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :*



కేయూ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు యూని వర్శిటీ కళాశాలలో చదువు తున్న 2023–24విద్యా సంవత్స రానికి గాను పోస్ట్ గ్రాడ్యు యేషన్ మొదటి సంవ త్సరం పరీక్షలు శనివారం నుంచి ప్రారంభ మైన పరీక్షలను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సెంటర్‌లో కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ.నరసింహాచారి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి, వైస్‌ప్రిన్సిపల్ డా.పుల్లరమేష్, డాక్టర్‌రాజు పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

# మహాశివరాత్రి ఆతర బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 7వ తేది నుండి 11వ తేది వరకు వెయి స్తంభాల గుడిలో జరిగే రుద్రేశ్వరస్వామిమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రుద్రేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హన్మకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎస్.కుమార్‌యాదవ్, మాడిశెట్టి రాజ్‌కుమార్, మాడిశెట్టి సతీష్, హన్మకొండ సిఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

## -అడీషనల్ కలెక్టర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి వైద్యఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని అడీషనల్ కలెక్టర్ రాధికా గుప్తా, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధాశుక్లాలు అన్నారు. శనివారం జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా బ్యానర్లు, పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు బాలల అందరికి పల్స్‌పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యఆరోగ్య సిబ్బందికి సూచించ డంతో పాటు తల్లిదండ్రులు విధిగా ప్రభుత్వం నిర్దేశాలను అనుసరించి తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.బి.సాంబశివరావు, జిల్లా ఇంచార్జి ఇమ్మునైజేషన్ అధికారి డా.వాణి, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ అనిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్

## కాంగ్రెస్ నాయకుడు వెంకటరమణ

*కాజీపేట, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నర్మెట్ట వెంకటరమణ గౌడ్ అన్నారు. కాజీపేట మండలం కడిపికొండలో శనివారం నిర్వహించిన కరెంట్ జీరో బిల్లుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కాంగ్రెస్ ప్రయాణం చేస్తుందని తెలిపారు. కరెంట్ జీరో బిల్లులను చూసి పేద ప్రజల కళ్లలో ఆనందం వల్లి విరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్ల సదానందంగౌడ్, నర్మెట్ట సుధాకర్‌గౌడ్, బత్తిని విజిగిరి గౌడ్, వినియోగదారుడు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ అడీషనల్ కలెక్టర్‌గా ఎ.వెంకట్‌రెడ్డి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హనుమ కొండ అడీషనల్ కలెక్టర్(రెవిన్యూ)గా ఎ.వెంకటరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట నుంచి బదిలీపై హనుమకొండ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ కార్యా లయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అడీషనల్ కలెక్టర్‌గా పనిచేసిన మహేందర్‌జీ బదిలీపై ములుగు జిల్లాకు వెళ్లారు. అడీషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డిని రెవిన్యూ, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంటలను పరిశీలించడానికి కరువు బృందాలను ఏర్పాటు చేయాలి

**సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో జూలకంటి**



**నల్గొండ అర్బన్, మార్చి3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎండిపోయిన పంటలను పరిశీలించడానికి ప్రభుత్వం తక్షణమే కరువు బృందాలను నియమించి పరిశీలించాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన సిపిఎం జిల్లా కమిటి సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ తక్షణమే నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఏఎమ్ఆర్పి కింద వేసిన పంటలను కాపాడడానికి కృష్ణాజలాలతో చెరువుల నింపడం ద్వారా పశుపక్షాలకు నీటి వసతి వస్తుందని చెప్పారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగునీటి కోసం చెరువులన్నింటిని నింపేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం వేసిన పంటలలో యాసంగిలో 30శాతం కూడా వరిపంట వేయలేదన్నారు.చాలా ప్రాంతాల్లో పండ్లతోటలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడం కోసం గ్రామాల్లో పదుల సంఖ్యలో బోర్లు వేస్తున్న పడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కరువు బృందాలను ఏర్పాటు చేసి పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాగార్జునసాగర ఎడమ కాలువ, ఏఎమ్ఆర్పి కింద ఉన్న చెరువులను నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిపియం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలతో పాటు తక్షణమే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్య లను పరిష్కరించాలని కోరారు. రైతులు రబీలో రైతు బంధు కోసం వేచి చూస్తున్నారని రెండు లక్షల రుణమాఫీ కోసం కూడా ఎపు ్పడు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ధరణిలో పేర్కొన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికారి మల్లేశం, బండా శ్రీశైలం,కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున,ప్రభావతి, సిహెచ్ లక్ష్మినారాయణ, సయ్యద్ హాశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

**ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య**

**కట్టంగూర్, మార్చి 2, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ శాసనసభ స్పీకర్గా దుద్దిళ్ల శ్రీధర్బాబు చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1991-95 కాలంలో శాసనసభ స్పీకర్గా పనిచేసినప్పటి సేవలను కొనియాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో వారిచిత్తశుద్ధిని పొగుడుతూ, తెలంగాణ రాష్ట్రం అధికారికంగా జయంతి నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కార్యలయ పర్యవేక్షకులు చింతమల్ల చలపతి,సీనియర్ అసిస్టెంట్ మంజుల, టైపిస్ట్ వాణి, కంప్యూటర్ ఆపరేటర్ శేఖర్, బెజవాడ సైదులు,ఏపియం సంకు హరి, ఏపిఓ కడియం రామ్మోహన్, సిసిలు శంకర్, శారద,మట్టయ్య, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి

**నార్కట్పల్లి, మార్చి 2 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్ కీ.శే.శ్రీపాదరావు జయంతి ఉత్స వాలను శనివారం స్థానిక మండ లపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.శ్రీపాదరావు గారి చిత్రపటానికి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి , ఎంపిడిఓ కె.ఉమేష్లు పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పీకర్గా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, కార్యాలయ పర్యవేక్షకులు కే.ప్రదీప్ కుమార్, ఎంపిఓ బి.సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ విజయభాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన ఉమేశ్

**నార్కట్పల్లి, మార్చి 2 ప్రభాతవార్త**



నార్కట్పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.ఉమేశ్ బాధ్యతలు స్వీకరించారు.శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందింపజేసి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడానికి అందరూ సహకరించాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు ఉద్యోగాలు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిన వైనం

**నార్కట్పల్లి, మార్చి 2 ప్రభాతవార్త**



ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ రాజీ లేకుండా కష్టపడి లక్ష్యాలను సాధించి అందరికీ ఆదర్శవంతంగా నిలిచారు మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన సునిత.భర్త డా॥గాదె వంశీధర్ సహకారంతో తొమ్మిది నెలల గర్భవతిగా ఉండి కూడా కృషి పట్టుదలతో సన్నద్ధమయి పరీక్షలకు హాజరయి ఇటీవలి వెలువడిన గురుకుల డిఎల్ , జెఎల్ ఫలితాలలో ఫిజిక్స్ సబ్జెక్టులో డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక ్చరర్ రెండు ఉద్యోగాలు సాధించారు.గతంలో జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక సిఎస్ఐఆర్ -నెట్, టీఎస్-సెట్ పరీక్షలలో కూడా ఉత్తమ ఫలితాలను సాధించారు.అమ్మగా కాబోతున్న సమయంలో కూడా పరక్షలపై దృష్టి పెట్టి ఉద్యోగం సాధించడం పట్ల ఆమె ప్రతిభను మెచ్చుకుంటూ పలువరు అభినందించారు.తన విజయంలో కుటుంబ సభ్యుల ససహకారం ఎంతగానో ఉందని అందరికీ తన కృత్ఞతలు తెలిపారు సునిత.

# ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదినం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 2:**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదినాన్ని హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనరన ఎమ్.డీ మున్వర్ అలీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మున్సిపాల్ మేనేజర్ ఎమ్.ఏ. రషీద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 16న నిర్వహించే లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, మార్చి 1 ప్రభాతవార్త**

లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ మహంతి వైష్ణవి పేర్కొన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించాల్సి న జాతీయ లోక్ అదాలత్ను ఈ నెల 16కు వాయిదా వేసినట్లు ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. సత్వరం కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం అన్నారు.

# నేడే పల్స్ పోలియో

**చండూరు,2మార్చి,ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరుగనుంది. తల్లి దండ్రులు తప్పకుండా తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి. ఒకవేళ మార్చి 3న మర్చిపోతే 4,5 తేదీలలో ఆయా గ్రామాలలో ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు.

# ఐదేళ్ళలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**చిట్యాల రూరల్, మార్చి 02, ప్రభాతవార్త:**

అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్ళలోపు పిల్లలందరికి పోలియో వ్యాధిబారిన పడకుండా ఈనెల 3 నుండి 5 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దకాపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి శనివారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజాపాలన సర్వీసు కేంద్రం ప్రారంభం

**నార్కట్పల్లి, మార్చి 2 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, గ్యారెంటీల అమలుతో పాటు ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు అమలయ్యేందుకు ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఒక నిరంతర ప్రక్రియ అని ఇది సజావుగా నిర్వహించడానికి వీలుగా మండలం పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఉమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ప్రజాపాలన సర్వీస్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులు ఏమైనా సమస్యలు ఉంటే ఎంపిడిఓ కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకులు కే.ప్రదీప్ కుమార్ ను స ంప్రదించాలని ఆయన సూచించారు.

# శివరాత్రి ప్రత్యేక పూజలు

**నార్కట్పల్లి, మార్చి 2 ప్రభాతవార్త**




చిన్న నారాయణపురం సమీపంలో కొండపై స్వయంభువుగా వెలసి భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ కొలువుదీరిన కొంగుబంగారమైన స్వామి అతి పురాతన ముద్ద శంభులింగేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రోజున ప్రత్యేక పూజార్చనలు నిర్వహించనున్నట్లు శ్రీ స్వామి వారి ఆలయ కమిటి సభ్యులు బైరోజు సైదాచారి, కుందూరు మోహన్ రెడ్డిలు తెలిపారు.ఉదయం 5 గం॥ల నుండి 11 గం॥ల వరకు పంచామృతాభిషేకములు , సాయంత్రం 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు నిర్వహించబడుతాయని, ఉపవాసాలు, జాగారాలు చేయు భక్తులకు ప్రత్యేక అభిషేకములు, పూజార్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరుగుతందని, భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో స్వామి వారి పూజాది కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ప్రెస్ క్లబ్కు స్థలాన్ని కేటాయించాలి

**నార్కట్పల్లి, మార్చి 2 ప్రభాతవార్త**

ఎంపిడిఓ కార్యాలయం ముందు ఉన్న స్థలాన్ని ప్రింట్ ఆండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్తుల కొరకు ప్రెస్ క్లబ్కు ఏర్పాటు చేయడానికి కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో అధికారులను కోరారు.స్థానిక విలేఖరులకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి మండల మీడియా పాయింట్గా నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

నల్లగొండ వార్త

## ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలి





వంద రోజులు పని కల్పించాలి.. సకాలంలో పేమెంట్లు చేయించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డీఆర్‌డిఏజి సురేష్‌బాబు

మోటకొండూర్ ప్రభాతవార్త: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు మంచినీరు, నీడ సౌకర్యం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డిఆర్‌డిఏజి సురేష్‌బాబు అన్నారు. ఆయన శనివారం మోటకొండూర్ మండలంలోని కాటపల్లి గ్రామ గ్రామంలో ఉపాధి హామీ పనులు, గ్రామ పంచాయతీ పరిధిలోని జరుగుతున్న నర్సరీ నిర్వహణ, ప్రదేశాలను సందర్శించి కూలీలతో ముచ్చటించారు. కొలతల ప్రకారం పనులు చేయాలని, కనీస వేతనం రూ.272 కూలీ గిట్టుబాటు అయ్యేవిధంగా పనులు చేయాలని కూలీలకు సూచించారు. అనంతరం మోటకొండూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. షెల్ఫ్‌లో ఎక్కువ పనులు మంజూరి చేయించాలని, రాబోయే వేసవిలో కూలీలకు 100 రోజుల పని కల్పించే లక్ష్యంతో ముందుకు వెళ్ళాలని, సకాలంలో పేమెంట్లు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఎంపీఓ కిషన్, ఎపిఓ అరుణ, ఇసి గోవర్ధన్, టిఎలు స్వామి, చంద్ర మోహన్, పిఎస్ సాయికుమార్, ఎఫ్ఎలు పద్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల పట్ల అవగాహన సదస్సు: జడ్పీసీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఈవో భిక్షపతి




కొండమల్లేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు ఓటర్ల నమోదు కార్యక్రమం ఓటు వేసే విధానం గురించి సదస్సు నిర్వహించిన నల్లగొండ జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఈవో భిక్షపతి పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థిని, విద్యార్థులకు ఓ తొలిమెట్టు లాంటిదని మీ బంగారు భవిష్యత్తు దశ దిశను నిర్దేశించేది పదో తరగతి అని పదిలో మంచి ప్రతిభ కనబర్చితే విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాట పడుతుందన్నారు. విద్యార్థుల జీవితంలో విలువైన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం అంటే అనుకున్నంత సులువు కాదన్నారు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనయ్య, కొర్ర లోక్యానాయక్, నల్ల నర్సింహా, సూర్య జగదీష్, జనార్దన్‌రెడ్డి, సైదానాయక్, లక్ష్మయ్య, చంద్రయ్య, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కనకదుర్గదేవీ జాతర

-జాతరకు పోటెత్తిన భక్తజనం



చిలుకూరు,మార్చి02, ప్రభాతవార్త : మండలంలోని బేతవోలు గ్రామంలో కనకదుర్గమ్మ జాతర (బండ్ల పండుగ) శనివారం నాటితో ముగిసింది. చివరి రోజున వేలాదిమంది భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మూడు రోజులుగా అత్యంత వైభవంగా ఉత్సవాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభబండ్లను ఆలయం వద్ద నుండి తీసుకుని వెళ్లి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. వాటి ఎదుట కోలాట ప్రదర్శనను నిర్వహిస్తూ సందడిగా తమ ఇండ్లకు చేరుకున్నారు. బంధుమిత్రులు వివిధ గ్రామాలకు చెందిన భక్తుల రాకలతో బేతవోలు గ్రామం కోలాహలంగా మారింది.

### బోతవోలులో సందడే .. సందడి

వివిధ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే కోలాట ప్రదర్శనలు సందడిగా సాగాయి. ఈ ప్రదర్శనలను తిలకించేందుకు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలతో పాటు కృష్ణజిల్లా ఖమ్మం జిల్లాల నుండి కూడా ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అదిక సంఖ్యలో తరలి రావడంతో వీధుల్లో జనం కిటకిటలాడారు. దుకాణాల వద్ద మహిళలు అలంకరణ వస్తువులను అధికంగా కొనుగోలు చేశారు.

### ఆకట్టుకున్న వేషధారణలు, లైటింగ్ ప్రభలు

కనకదుర్గమ్మ జాతర సందర్భంగా బేతవోలులో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ సీపీయం పార్టీ, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైటింగ్ ప్రభలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, ఎంపీటీసీలు ఒత్తికోటి ధనమూర్తి, సైదాబాబు, మాజీ సర్పంచ్ ఒత్తికోటి చంద్రకళనాగయ్య, మూల్కుల వీరారెడ్డి, బజ్జూరు వెంకటరెడ్డి, బజ్జూరి రవీందర్‌రెడ్డి, ప్రమిదాల ఆనంద్‌రావు, వంగూరి రమేష్, బెజవాడ వెంకటేశ్వర్లు, తాళ్ళూరి శ్రీను, అక్కినపల్లి జానకిరామచారి, తదితరులు పాల్గొన్నారు.





# తాగు నీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి





-మిషన్‌భగీరథ అధికారులపై మండిపడిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ రూరల్, మార్చి 2 ప్రభాతవార్త : రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణతో, ప్రణాళికబద్దంగా ముందుకెళ్లాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అతిథి నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత వేసవి దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలను సమన్వయం చేస్తూ పనిచేయాలన్నారు. మిషన్‌భగీరథ, గ్రామీణ నీటి సరఫరా విభాగం సిబ్బంది అధికారులు సమన్వయంతో వ్యవహరించి పైప్‌లైన్ల లీకేజిలు, నల్లాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమున్న చోట గేట్‌వాల్స్‌ని ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, మండలస్థాయి అధికారులు గ్రామాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఎంపిడిఓ ప్రతి రోజూ ఉదయం రెండుగంటలు సమస్యలను మానిటరింగ్ చేయాలన్నారు. అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, సమస్య లేకుండా తాగునీటి అందిస్తే పాదాభివందనం చేస్తామన్నారు. మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ఎక్కడ మిషన్ భగీరథ నీళ్ల సరఫరా కావడం లేదని, దీనిపై ఎఇలు వెంకటరెడ్డి, జయంత్‌రెడ్డిలపై ఎమ్మెల్యే మండిపడ్డారు. తాగునీటి సరఫరాలో అవంతరాలు ఉంటే పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ క్షేత్రస్థాయి సిబ్బంది వద్ద సంతకాలు పెట్టవద్దన్నారు. సమస్య తీవ్రతను బట్టి ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, డిఈ అదినారాయణ, అర్‌డబ్ల్యుఎస్ ఎఇలు మౌనిక, ఉమా, విజయలక్ష్మి, మండల విద్యుత్ ఎఇ అమర్‌సింగ్‌నాయక్, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత, ఎంఇఓ బాలాజీనాయక్, వ్యవసాయాధికారిణి గుర్రం సరిత, ఇంచార్జి ఎంపిడిఓ పి.కరుణాకర్‌రావు, ఎపిఓ కళావతి, ఎపిఎం శేషన్న, మండల పశువైద్యాధికారి అనుదీప్, సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ భరద్వాజ్, ఎంపిటిసిలు ఇజ్రాయిల్, అరుణ, కట్టెబోయిన వెంకటర మణవెంకన్న యాదవ్, రత్నకుమారిచలపతిరావు, సుజాతబాలునాయక్, అకుమర్తి గణేష్, తలకొప్పుల సైదులుతో పాటు అన్నిశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన నిరంతర ప్రక్రియ: జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



మునగాల ప్రభాతవార్త: ఈనెల 9వ తేదీ లోపు మండల పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల సమస్యలపై ఇంతవరకు అందిన ఫిర్యాదులను తక్షణమే తహసిల్దార్ ఆర్ఐ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఆదేశించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి సాదా బైనామా దరఖాస్తులు మినహా ఇతర దరఖాస్తులను తత్వరమైె పరిష్కరించే విధంగా ప్రతి మండలంలో మూడు టీంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇకపోతే ప్రజాపాలన నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకున్న దరఖాస్తులను సవరణ చేసుకునేందుకు, నూతనంగా దరఖాస్తు నమోదు చేసుకునేందుకు ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ కౌంటర్ ఏర్పాటు చేసామని వివరించారు.

# శ్రీనివాస్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి



మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త

గాదె శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శ్రీనివాస్‌రెడ్డి వర్థంతి సందర్భంగా శనివారం స్థానిక రామచంద్రగూడెం సమీపంలో శ్రీనివాస్‌రెడ్డి స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన పలు పోరాటాలు సాగించి ఎంతో మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నిరంతరం పేద ప్రజల పక్షాన ఉద్యమాలు చేసి పార్టీ బలోపేతానికి పాటుపడ్డారని, ఆయన చేసిన ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు, ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడావత్ రవినాయక్, పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, రామ్మూర్తి, వినోద్‌నాయక్, గాదె పద్మ, పగిడోజు రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధనా, వెంకట్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, రామారావు, పాపానాయక్, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన వేళ



మిర్యాలగూడ రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు తరగతి గదుల్లో పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. కలెక్టర్‌గా అశ్విత, డిఈవోగా ఈశ్వరి, ఎంఇఓగా వరుణ్‌సాయి, హెచ్‌ఎంగా ఇందులు వ్యవహరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోలి కృష్ణ, విద్యుత్ లైన్‌మెన్ రామచంద్రయ్య, ఉపాధ్యాయులు లాలుతో పాటు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత పెంపుకు ఆలయాల నిర్మాణం

### -మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త

ఆధ్యాత్మికత పెంచి ప్రజల్లో భక్తిభావం ప్రోత్సాహించేందుకు ఆలయాలు దోహదపడుతాయని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. పట్టణంలోని వైజంక్షన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు మొదటిస్లాబ్ నిర్మాణ పనులను శనివారం ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి తలమానికంగా ఉండేలా మిర్యాలగూడలో 54 అడుగుల ఎత్తయిన భారీ అంజనేయస్వామి విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్‌గౌడ్, మల్గం రమేష్, నాయకులు గోవిందరెడ్డి, వజ్రం, అమృతం సత్యం, బీడెట్ల శ్రీనివాస్, నాగేంద్రచారి, గొంగిడి సైదిరెడ్డి, అశోక్, మన్నెం లింగారెడ్డి, రేపాల రమేష్, అల్లాని రమేష్, విజం శ్రీధర్, పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, తెడ్ల జవహర్‌బాబు, కడియం సైదులు, కర్నాటి రమేష్, వినయ్, రవికుమార్, బాబురావు, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి..వ్యక్తికి తీవ్రగాయాలు

మిర్యాలగూడ క్రైం, మార్చి 2 ప్రభాతవార



దామరచర్ల మండలం తాళ్లవీ రప్పగూడెంలో శుక్రవారం రాత్రి దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో కత్తితో దాడి చేయ డంతో సుద్దబోయిన శ్రీని వాస్ తీవ్రంగా గాయపడ్డాడు. వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం సుద్దబోయిన శ్రీనివాస్ తన కొత్త ఇంటి నిర్మాణం కోసం తీసుక వచ్చిన ఐరన్‌ను బజార్లో వేయగా అదే బజారులో ఉన్న సుద్దబ ోయిన పున్నయ్య కువ వారుదు శ్రీనివాస్ ఐరన్ చువ్వలు అడ్డుగా ఉన్నాయని శ్రీనివాస్‌తో ఘర్ణ ణపడి తాటి ముంజులు కోసే ఒదుకు ఉప యోగించే కత్తితో దాడి చేయ డంతో తీవ్రంగా గాయ పడ్డాడు. 108కి సమాచారం అందించడంతో బాధితున్ని హుట హుటిన మిర్యాలగూడ ఆసుపత్రికి తరలించారు. బాధితుని భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. కాగా వారి కుటుంబాల మధ్య పాత కక్షలు మనసులో ఉంచుకొని ఈ దాడి జరిగినట్లు గ్రామస్తులు కొందరు పేర్కొంటున్నారు.

## జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

### రామాంజి సైదులుమాదిగ

మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త



ఈనెల 17న నల్లగొండలో జరిగే మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని టిఎస్‌ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజి సైదులుమాదిగ కోరారు. శనివారం పట్టణంలో జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను నియోజకవర్గ ఇంచార్జి బొజ్జ అనూక్‌మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగ కాశయ్యలతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రామాంజి సైదులుమాదిగ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్నమాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సదస్సుకు వేలాదిగా తరలించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలకొండ సత్యం, బల్గూరి పౌల్, వరంగి రంజిత్, అందుగుల లక్ష్మణ్, ఇంద్రపల్లి శ్రీనివాస్, వల్లపు దాస్, కిరణ్‌కుమార్, గద్దెల సత్యం, ప్రభుదాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

త్రిపురారం,2మార్చి,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సత్వర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుందని ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతిలు అన్నారు. శనివారం మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో 5లక్షల రూపాయల వ్యయంతో ఉపాధిహామి చేపట్టనున్న డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడివో, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిణి వాసంశెట్టి సత్యప్రభ, ఎంపిటిసి గజ్జెల నారాయణమ్మ, మండల ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను, తాజా మాజీ సర్పంచ్ ముడిమాళ్ల కొండమ్మ, నాయకులు నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, హనుమయ్య, సైదులు, సత్యం, రవి, తదితరులు ఉన్నారు.

## ధరణి దరఖాస్తులకు మోక్షం


త్రిపురారం,2మార్చి,ప్రభాతవార్త:



భూలావాదేవీలు నిర్వహించే ధరణి పోర్టల్‌కు వివిధ రకాల సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ 2020 తరువాత అమలులోకి వచ్చిన ధరణి పోర్టల్‌లో పలు రకాల సమస్యలపై రైతులు గ్రీవెన్స్‌లో చేసిన 652 దరఖాస్తులను ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కేటగిరీలవారిగా విభజించి తమ పరిధిలో పరిష్కారమయ్యే వాటిని తనతోపాటు నాయబ్ తహసీల్దార్‌తో కూడిన బృందాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాలు మాడ్యూల్స్‌లోని సమస్యలపై మాత్ర రికార్డులతో సహా పూర్తి ఆధారాలతో ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త



అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపుతానన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు ఎమ్మెల్యే బిఎల్‌ఆర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ నాయకురాలు జూలకంటి మల్లేశ్వరీ, పరమేశ్వరి, సుజాత, నాగమణి, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మోతె,2మార్చి,ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది పల్స్ పోలియోపై అవగాహన ర్యాలి నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పక పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సీత, హెచ్ఎస్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుంది

నాగారం ప్రభాతవార్త:



శ్రమ ఆయుధమైతే విజయం బానిసవుతుందని ప్రభుత్వ కొలువు సాధించాలన్న తపన ఆమెను ముందడుగు వేయించింది. వివాహమైన, చిన్నపిల్లతో, కుటుంబ నిర్వహణలో భాగంగా ఉంటూ, నిరంతరం లక్ష్యసాధన దిశగా సాగుతూ, డిగ్రీ, బీఈడీ ఎంఎస్సీ బాటని పూర్తిచేసి, పరీక్షలకు ప్రిపేర్ కొనసాగించింది. జిల్లా కేంద్రానికి చెందిన, జాజిరెడ్డిగూడెం మండలం, పరసాయి పల్లి గ్రామానికి చెందిన, మడ్డి రమణ భర్త యాదగిరి. 2017లో నిర్వహించిన టిఆర్టి బయో సైన్స్ విభాగంలో 1:2లో మిస్సయిన పట్టుదలతో తప్పులు సరిదిద్దుకుంటూ భర్త యాదగిరి సహకారంతో తల్లిదండ్రుల దీవెనలతో అత్తమామల ఆశీస్సులతో, గురువుల ప్రోత్సాహంతో లక్ష్యసాధన దిశగా ఈ పోటీ ప్రపంచంలో వరుస విజయాలతో నిలబడ్డారు. గత సంవత్సరం, తెలంగాణ ప్రభుత్వంలో నిర్వహించిన, టీఎస్ సెట్ లైఫ్ సైన్స్ విభాగంలో అర్హత సాధించారు. ప్రభుత్వం నిర్వహించిన కేజీబీవీ స్కూల్లో, కాంట్రాక్టు ప్రాతిపదికన ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. దీనిలో సూర్యాపేట జిల్లా బాటని పీజీ సీఆర్టిలో మొదటి ర్యాంకు సాధించారు. ప్రస్తుతం కేజీబీవీ పెన్పాహాడ్ విధులు నిర్వహిస్తూనే, ఇటీవల విడుదలైన, గురుకుల ఫలితాలలో 2024 పిజిటి బయోసైన్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 62 ర్యాంకు సాధించి, ఉద్యోగానికి ఎంపికయ్యారు. అంతేగాక టిజిటి బయో సైన్స్ విభాగంలో 1:2 సెలెక్ట్ అయినా కూడా మానవత దృక్పథంతో మరో నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వాలనే కోరికతో, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వెళ్లకపోవడం ఆమె మానవతానికి నిదర్శనం.

# ప్రజాపాలన దరఖాస్తు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నాగారం ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గాలి శోభారాణి అన్నారు. శనివారం నాగారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సేవా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాపాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాపాలనలో గ్రామసభలో గృహ జ్యోతి, మహాలక్ష్మి దరఖాస్తు చేసిన దరఖాస్తులు ఏవైనా తప్పులు ఉన్నట్లయితే ప్రజాపాలన సేవా కేంద్రంలో సవరించుకోవచ్చు అన్నారు. ఈ సేవ కేంద్రంలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయును, రేషన్ కార్డు ఆధార్ కార్డు కరెంటు సర్వీసు కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్పిజి కనెక్షన్ ఐడి, మొబైల్ నెంబర్‌తో సంబంధిత పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలోని



సేవా కేంద్రంలో సవరించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధారా శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది ముత్తయ్య, శ్రావణ్, జాన్మియా, అక్తర్ సురేష్, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత తండ్రి దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కిషోర్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల పరిధిలోని మనాయికుంటలో శనివారం జరిగిన ఆ గ్రామశాఖ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కడారి లింగమల్లు తండ్రి కడారి చిన్న బిక్షమయ్య దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిన్న బిక్షమయ్య చిత్రపటానికి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్



నాయకులు చౌగొని సత్యం గౌడ్, పాశం విష్ణువర్ధన్‌రావు, కడారి సైదులు, కొమ్మనబోయిన మహేష్, గూడేపు పరమేశ్, బాలెంల బాబు మహజన్, బాలెంల అరవింద్, బొడ వెంకటయ్య, మద్ది సత్తయ్యా పాల్గొన్నారు.

# మున్సిపల్ పట్టణాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ

మోత్కూర్ ప్రభాతవార్త:

అన్ని మున్సిపల్ పట్టణాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనులను ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ డిమాండ్ చేశారు. శనివారం సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వ్యవసాయ కూలీల సమస్యలను అధ్యయనం చేసిన అనంతరం కూలీలందరికీ సంఘ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాములమ్మ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల



కార్యదర్శి మెతుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



# ప్రజా పాలన సేవాకేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

..ఎంపిడివో

నూతనకల్,2మార్చి,ప్రభాతవార్త:



ప్రజా పాలన సేవాకేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో సునీత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇదివరకు చేసిన పాత ధరఖాస్తులలోని తప్పులను, మార్పులు చేర్పులు చేయడంతోపాటు కొత్త ధరఖాస్తుల స్వీకరణ కూడా ఉంటుందని, దీనిని ప్రజలు గ్రహించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, సూపరిండెంట్ రామకృష్ణ, ఎంపివో శశికళ, సీనియర్ అసిస్టెంట్ సంధ్య, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవ కేంద్రం ప్రారంభం

మోతె,2మార్చి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ప్రజా పాలనలో ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా గతంలో అందించిన ధరఖాస్తుల తప్పొప్పులను సరి చేయడం కోసం, ధరఖాస్తు చేసుకోని లబ్దిదారులనుండి ధరఖాస్తులను స్వీకరించడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలనకు సంబందించిన సేవా కేంద్రాన్ని శనివారం ప్రారంభించినట్లు ఎంపిడివో హరిసింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గృహజ్యోతి మహాలక్ష్మి పథకాలకు సంబందించి ఎవరైనా ధరఖాస్తు చేయకపోతే మళ్లి కొత్తగా ధరఖాసునత కూడా చేసుకోవడానికి ప్రజా పాలన సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వెంకటచారి, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ..వైద్యాధికారి నాగరాజు

మోతె,2మార్చి,ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది పల్స్ పోలియోపై అవగాహన ర్యాలి నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పక పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సీత, హెచ్ఎస్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన

రాజాపేట ప్రభాతవార్త:
జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలపై బాలికలపై జరిగే లైంగిక దాడుల గురించి, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ.. పిల్లలకు షీ టీమ్స్ గురించి, టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు పార్వతి, చంద్రకళ, భారతి, భాగ్యలక్ష్మి, కిషక్టర్ బాలికలు పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## పల్స్‌పోలియో చుక్కలు వేయుటకు ఏర్పాట్లు పూర్తి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
ఆత్మకూర్(ఎం) మండల పరిధిలోని అన్ని గ్రామాలలో 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కల వేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు వైద్యాధికారి వివిఎం కేర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో 16 బూత్‌లు ఏర్పాటు చేసి 1981 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. దగ్గు, జ్వరం ఇతర అనారోగ్యాలు ఉన్నా కూడా ఈ పోలియో చుక్కలు వేయించుకోవచ్చని తెలిపారు. 3వ తేదీన బూత్‌లలో, 4, 5వ తేదీలలో ఇంటింటికి తిరిగి వేయనున్నట్లు తెలిపారు.

## రాజాపేటలో ఘనంగా డాక్టర్ రాజయ్య జన్మదిన వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:
అందరిని కలుపుకుపోయే వ్యక్తిత్వం, అన్నా అంటే అండగా నిలిచే వ్యక్తిత్వం అంటూ తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్‌గన్పూర్ మాజీ శాసనసభ్యులు, తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు, రాజన్న యువసేన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఇంజా మహేష్ ఆధ్వర్యంలో శనివారం రాజాపేటలో ఘనంగా నిర్వహించారు. మహేష్ మాట్లాడుతూ.. దళితుల కోసం అనునిత్యం శ్రమించే, నాయకుడు, అన్న అని అంటే నేనున్నా అంటూ ధైర్యాన్ని చ్చే, రాజన్న, మన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని



అన్నారు. రాజాపేటలో ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్, సిస్టర్ మానస, సిబ్బంది రేణుక, ఇంజరాజు, చేర్యాల నరేష్, ఇంజ ఏసు, ఇంజ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

తుర్కపల్లి ప్రభాతవార్త:



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అంగన్వాడీ టీచర్ వి.సులోచన అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లింగ వివక్షత గురించి, మహిళ హక్కుల గురించి, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై మహిళలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు డి.భాగ్యలక్ష్మి, బి.శ్యామల, కె.మాధవి, మహిళలు కోట లక్ష్మీ, రాజమణి, నరసమ్మ, లచ్చిమి, సంతోష, దేవమ్మ, సిల్వేర్ లక్ష్మీ, పద్మ, సత్తమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# డివైన్ మెర్సీ క్యాంపస్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

## ఆటపాటలతో ఆకట్టుకున్నవిద్యార్థులు

పెద్దవూర, మార్చి 2 ప్రభాతవార్త:
మండలంలోని తుమ్మచెట్టు ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న డివైన్ మెర్సీ స్కూల్ క్యాంపస్‌లో వార్షికోత్సవ వేడుకలను రెవరెండ్ ఫాదర్ హెర్మన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రెవరెండ్ డాక్టర్ మాత్యు కల్లికట్ ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఫాదర్ రెవరెండ్ డాక్టర్ మాత్యు కల్లికట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగ్రత్తి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ



కనబర్చిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ ఏ ఫ్రాన్సిస్, రెవరెండ్ డాక్టర్ కె.ఆరోక్యరాజ్, రాజశేఖర్, అలెగ్జాండర్, పుష్పరాజు,మధు, సుందరం, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 84వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ ఇన్నారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీవో నారాయణ, ఈసీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పల్స్ పోలియో

కొండమల్లేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:
మండల కేంద్రంలో నేడు పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం కానుందని వరుసగా మూడు రోజుల పాటు మార్చి 5 వరకు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతాయని కొండమల్లేపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండమల్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అంగన్‌వాడీ సెంటర్స్, గ్రామపంచాయతీ కార్యాలయాలు , ప్రభుత్వ పాఠశాలల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారని ఐదు ఏండ్లలోపు పిల్లలందరికీ పోలియో డ్రాప్స్ వేయనున్నారని ఆమె తెలిపారు. కొండమల్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని వివిధ గ్రామాలల్లో 24రూట్ల ద్వారా ఒక ట్రాన్సిట్ పాయింట్ ద్వారా 3236మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.



# పేద ఆడపడుచు వివాహానికి పదివేల ఆర్థిక సహాయం

పెన్‌పహాడ్,2మార్చి,ప్రభాతవార్త:
మండల పరిధిలోని లింగాల గ్రామంలో పేద కుటుంబానికి చెందిన ఆడపడుచు వివాహానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు దొంగరి గోపి శనివారం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు.గోపి మాట్లాడుతూ గ్రామంలో ఏ ఇంట్లో ఆడపిల్ల పెళ్లి జరిగినా, ఏ కుటుంబం ఆపదలో ఉన్నా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఆ మాట ప్రకారమే గ్రామంలో రణపంగ యేసు కుమార్తె వివాహం సందర్భంగా 10వేల రూపాయలను గ్రామ పెద్దల సమక్షంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు గోపిని గొప్ప అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తిగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జుకూరి గాంధీ,మామిడి చంద్రం, రణపంగ శ్రీను,సురభి నాగరాజు, మేడి శ్రీనివాస్, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



## డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ మండల కమిటీ ఎన్నిక

తుంగతుర్తి, మార్చి 2 ప్రభాతవార్త:
డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ తుంగతుర్తి మండల కమిటీని రాష్ట్ర కమిటీ సూచనల మేరకు పరిశీలకులు రాష్ట్ర నాయకులు ఒరుగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య ఆధ్వర్యంలో మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గుండగాని రాము, ప్రధాన కార్యదర్శిగా కొండగడుపుల లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా నియోజకవర్గ, మండల పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా తడకమల్ల సురేష్, బొమ్మ గరబోయిన శ్రీను, కోశాధికారిగా ఇరుగు సైదులు, గౌరవ సలహాదారులుగా పోలేపాక రామచంద్రు, ఆకారపు ల్లెయ్య, మజీద్, కార్యవర్గ సభ్యులుగా తడకమల్ల రమేష్, అండెం సైదులు, షేక్ దస్తగిరి, ఉమేష్, క్రాంతికుమార్‌లను ఎన్నుకున్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు సిద్ధమవుతున్న శివాలయం

గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం మహాశివరాత్రి వేడుకలకు సిద్ధమవుతోంది. ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు మొదలుపెట్టింది. శివపార్వతులు విగ్రహాల రూపంలో దర్శనమిచ్చే అరుదైన శివాలయాల్లో గూడూరు శివాలయం ఒకటి. దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేక ప్రాశస్త్యం కలిగి ఉన్న ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసోత్సవాలు, మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తున్నది. మహాశివరాత్రినాడు ఒక్కరోజు మాత్రమే ఆలయంలో పండుగ జరుపుకునే స్థాయి నుండి క్రమేపి ఆలయ అభివృద్ధితో పాటు ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించుకునే స్థాయికి చేరుకుంది. అనేక మంది దాతలు, ధార్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగిన వారు, భక్తులు, ఉత్సాహవంతులైన యువకుల సహాయ సహకారాలతో ఆలయ ఉనికిని దినదినప్రవర్ధమానం చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి వేడుకలను ఈనెల 6 నుండి ప్రారంభించనున్నారు. రెండు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో నిత్య హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా



నిర్వహించనున్నారు. ఈ వేడుకల పరంపర ఆరోజు అర్ధరాత్రి వరకు ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆలయ నిర్వహణ, ఉత్సవాల నిర్వహణ నేపథ్యంలో ఆర్థిక వనరులను సమకూర్చుకునే దిశగా ఆలయ కమిటీ కార్యాచరణ రూపొందించుకుంది. ప్రత్యేకంగా విరాళాల సేకరణతో మరో అవకాశాన్ని కూడా భక్తుల ముందుకు తెచ్చారు. ఆలయానికి రూ.5016లు ఆపైన అందజేసిన వారి గోత్రనామాలతో యేడాది కాలం పాటు గుడిలో నిత్యార్చన, ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం, రూ.2016లు ఆపైన సమర్పించుకునే భక్తులకు కూడా వారి పేరన నిత్యార్చన ఉంటుందని ప్రకటించారు.

# ప్రశాంత్‌నగర్‌లో ఆయుష్ ఫార్మసీని ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే

ప్రభాతవార్త- సుబేదారి:

61వ డివిజన్ ఎన్ఐటీ ఎదురుగా ప్రశాంత్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్ ఫార్మసీని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుష్ ఫార్మసి నిర్వాహకులు సయ్యద్ పర్వేజ్, అఫ్జల్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి వక్ఫ్‌బోర్డ్ మాజీ చైర్మన్ ఖుస్రు పాషాను సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషితో ఎదగాలని అన్నారు. ఎవరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి షాప్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, సయ్యద్, అఫ్సర్, మహమ్మద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలపై ఉక్కుపాదం

కేసముద్రం, మార్చి 2, ప్రభాతవార్త




కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నదని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ ఆరోపించారు. కేసముద్రంలో శనివారం జరిగిన ట్రాన్స్‌పోర్టు హమాలీ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు అనేక సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని, చట్టాల సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను కాలగర్భంలో కలపాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్పోరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు లింగస్వామి, నల్లగొండ వెంకన్న, మౌలానా, చంద్రయ్య, రమేష్, వెంకన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# జాతీయ పెసా సదస్సులో పాల్గొననున్న ఎంపిపి

గంగారం, మార్చి 2, ప్రభాతవార్త

జార్ఖండ్ రాష్ట్రంలో ఈనెల 4 నుండి రెండు రోజుల పాటు నిర్వహించనున్న పెసా చట్టం సదస్సులో గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు పాల్గొననున్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ సదస్సులో పాల్గొనేందుకు ఎంపిపికి ఆహ్వానం అం దింది. ఏజెన్సీ ప్రాంతంలో పం చాయ ిత్‌రాజ్ సంస్థలలో పెసా చట్టం అమలు, దాని పటిష్టతపై అవగాహన కలిగించేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒడిషా రాష్ట్రాల నుండి హాజరవుతున్నట్లు ఎంపిపి తెలిపారు. పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి సీతక్క సహకారంతో తనకు ఈ అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు.

# ఆలయ అభివృద్ధికి నిధుల విడుదల ఆనందదాయకం

గంగారం, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయ అభివృద్ధికి మంత్రి సీతక్క నిధులు మంజూరు చేయడం ఆనందదాయకంగా ఉందని ఆలయ కమిటీ చైర్మన్ సైప సురేష్‌తో పాటు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈనెల 1న మంత్రి సీతక్క తన పర్యటనలో భాగంగా కోదండరామాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధి కొరకు రూ.10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించేందుకు ముందుకొచ్చి తన వంతు సాయమందించిన మంత్రి సీతక్కకు కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్‌తో పాటు వైస్ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, సభ్యులు ఉన్నారు.

# నేటి పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొనాలి

## -కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు కుమరస్వామి

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండల పరిదిలోని గ్రామాల్లో నిర్వహించే నేటి పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవ్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి కోరారు .చిన్నారుల్లో అంగ వైక ల్యాన్ని నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ పల్స్ పోలియో కార్య క్రమం నిర్వహించడం జరుగ ుతుందని అన్నారు.






# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు

మోత్కూర్ (ప్రభాతవార్త):



మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 84వ జయంతి వేడుకలను ఎంపీడీఓ ఆధ్వర్యంలో శనివారం మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మనోహర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోత్కూరు మండల కేంద్రంలో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలి



మోత్కూర్ (ప్రభాతవార్త):

మోత్కూర్ మండల విద్యార్థుల సౌకర్యార్థం మండల కేంద్రాల్లో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం హైదరాబాద్లోని సంక్షేమ భవన్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డి.ఉమాదేవికి ఎస్ఎఫ్ఐ ప్రతినిధి బృందం అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి వనం రాజు ఆధ్వర్యంలో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇవ్వడం అందజేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ బృందం ఇచ్చిన వినతిపత్రంకు స్పందించిన అదవు సంచాలకులు ఉమాదేవి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి వసతి గృహాలను ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పాలాభిషేకం

భీమదేవరపల్లి (ప్రభాతవార్త):

తెలంగాణ సీఎంకు మండల యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. శనివారం ముల్కనూర్ గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడికందుల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు డిఎస్సీ నిరుద్యోగుల్లో ఉత్సాహన్ని నింపిన తెలంగాణ సీఎంకు పాలాభిషేకం చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ ఆదరి రాజేందర్, పోగుల శ్రీకాంత్, జక్కుల అనిల్, పోగుల రాజు, గుడి కందుల వంశీకృష్ణ, గొల్లని మహేష్, ఢిల్లీ ప్రెసిడెంట్ మహేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

*తిరుమలగిరి సాగర్, జనవరి 02, ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేస్తుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండలం నాయకునితండా, తిమ్మాయిపాలెంలో ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారెంటీల్లో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లులను ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్‌నాయక్, జిల్లా నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, ఉపాధ్యక్షులు లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, శౌరీనాయక్,



హచ్చునాయక్, బిచ్యాలునాయక్, నిమ్మనాయక్, సాంబయ్య, ముని, సైదారావు, శ్రీనునాయక్, హనుమ, బాల, వస్సీ, రమేష్, రాజోలు, రంగసాయి, పాండు, జవహార్ తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలి

## -కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపినాథ్ ఖండించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌కు నియోజకవర్గ ప్రజలు నాడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పినప్పటికీ స్థాయిని మరిచి ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని గాదరి కిషోర్‌కుమార్‌కు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు మరోసారి రానున్న పార్లమెటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెబుతారని, స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పదేపదే అనుచిత వ్యాక్యలు చేస్తే కేసీఆర్ దగ్గర మెప్పు పొందచ్చనే భావనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మేడిగడ్డను సందర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎందుకు తీసుకుపోవడం లేదో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతుందని, ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తారన్నారు.



# జిల్లా అడిషనల్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బోడ సునీల్ మాదిగ

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల సేవలందించి ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నుంచి మొదలుకొని శాలిగౌరారం మండల సర్కిల్ సిఐ నుండి మళ్లీ నల్లగొండ డిప్యూటీ సూపరింటెండెంట్ డీఎస్పీగా పని చేసి ప్రమోషన్‌పై సంగారెడ్డి జిల్లాకు అడిషనల్ ఎస్పీగా వెళ్లి బదిలీపై నల్లగొండ జిల్లాకు అడిషనల్ ఎస్పీగా వచ్చిన సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ నల్లగొండ అధ్యక్షులు బకరం శ్రీనివాస్,



పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు దుబ్బ మధు, చేయూత నిద్దాం ఫౌండేషన్ చైర్మన్ కారుపాటి అంబేద్కర్, వంటెపాక రఘురామ్, మందుల అజయ్, వంగాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ ప్రాంతంకు చెందిన మొట్ట మొదటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీపీ అంజయ్య, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ర్యాలీ

*శాలిగౌరారం ప్రభాతవార్త:*



పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలందరికీ ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయించాలని శాలిగౌరారంలోని జడ్పీ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలను కేంద్రాల వద్దకు తీసుకువచ్చి తప్పని సరిగా చుక్కలు వేయించాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ ర్యాలీలో మండల వైద్యాధికారి శిల్ప, సీహెచ్ఓ వెంకటేశం, పీహెచ్ఎన్ రాములమ్మ, సూపర్‌వైజర్ మరియా, హెల్త్ అసిస్టెంట్ మోలుగురి భాస్కర్, భాగ్యమ్మ, అంజమ్మ పాల్గొన్నారు

# ఘనంగా బూర నర్సయ్యగౌడ్ జయంతి వేడుకలు

*మోత్కూర్ ప్రభాతవార్త:*

బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా శనివారం భువనగిరి ఎంఎస్ఆర్ గార్డెన్‌లో బీజేపీ మోత్కూర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చములు అందించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవరగన సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, మోత్కూర్ మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.






# రెండు ఉద్యోగాలు సాధించిన అలగడప వాసి

*అలగడప(మిర్యాలగూడరూరల్), మార్చి 2 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అలగడప గ్రామానికి చెందిన గుడ్ల శ్రీను తెలంగాణ గురుకుల బోర్డు ప్రకటించిన టీచర్స్ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్(జేయల్),తెలుగు (పిజిటి) టీచర్ రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఒక వైపు తెలుగు సాహిత్య విద్యార్థులకు పోటీ పరీక్షల కొరకు శిక్షణనిస్తూ తాను గురుకుల పరీక్షలకు హాజరై కష్టపడి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ, తెలుగు,ఎంఫిల్ పూర్తి చేసిన తదనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న శ్రీను ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, అలగడప గ్రామ ప్రజలు అనందం వ్యక్తం చేశారు.

# పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండలంలోని జానకీపురం, చౌళ్ళరామారం గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలలో హెచ్ఎంలు సోమేశ్, యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండలం కోటమూర్తి, గట్టుసింగారం గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యరంగానికి ప్రాధాన్యతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిప్పలపెల్లి బాలు, మద్ది సత్తయ్య, ఎంపీటీసీ పాశం యాదమ్మ సత్యనారాయణ, నాయకులు పోలేబోయిన లింగయ్య యాదవ్, ఇటికల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, సోమన్న, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**- వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*పాలకుర్తి, మార్చి2 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం జరిగిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రు నాయక్, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ బాధ్యులు పెద్దఎత్తున నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే మండలకేంద్రంలో ఘనంగా బోగ్‌బండోరా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గం అభివృద్ధిలో సంత్ సేవాలాల్ మహారాజ్ పాత్ర చాలా కీలకమని, తన ఆధ్యాత్మిక శక్తితో పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతి వీరుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. బంజారా ప్రజలు విద్య, వైద్య, ఆధ్యాత్మిక వైజ్ఞానిక రంగంలో ముందుకు సాగాలని సూచి ంచారు. గత ప్రభుత్వంలో గిరిజ నులకు అన్యాయం జరిగిందని, మా ప్రభుత్వంలో ప్రత్యేక శ్రద్ధచూపి వారి ఎదు గుదలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం ఉత్సవాల్లో పాలొనగన్న అతిథులకు మెమోంటోలు అందచేశారు.



కార్యక్రమంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, టీపీసీసీ మాజీ కార్యవర్గ సభ్యుడు గంగు కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మగాని నాగన్నగౌడ్ పాల్గొన్నారు.

# మెలుకువలు పాటిస్తే మొక్కజొన్నలో మేలైన ఫలితాలు

**- జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష**

*నర్సంపేట, మార్చి 2, ప్రభాతవార్త*

ప్రణాళిక బద్దంగా మెలుకువలను పాటించి మొక్కజొన్న సాగు చేస్తే మేలైన ఫలితాలను పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష తెలిపారు. శనివారం నర్సంపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అధిక ఉష్ణోగ్రతలు, భూమిలో ఎక్కువ తేమ, మొక్కజొన్నలో పాము పొడ తెగులు ఆశించుటకు అనుకూలమని దీని నివారణకు తెగులు ఆశించకుండా క్రింది భాగంలోని ఒకటి, లేదా రెండు ఆకులు తీసివేయాలన్నారు. 1 మి.లీ. ప్రొపికనజోల్ లేదా హెక్సా కోనాజోల్, 2మి.లీ, వాలిడామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. దీని నివారణకు 2 శాతం డీఏపీ మందును లీటరు నీటిని కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు సార్లు పంటపై పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరాంట్రానీలిప్రోల్ లేదా 0.5 మి.లీ స్పైనటోరం మందును లీటరు నీటిలో కలిసి ఆకుల సుడలలోపల తడిచేలా పిచికారి చేయాలన్నారు. మొకాలు ఎత్తు దశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం, 9 కిలోల ఇసుకను చూడాలలో వేసి కత్తెర పురుగును నివారించుకోవాలన్నారు. విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలన్నారు. అంటే ఎకరానికి పది కిలోల తౌడు, రెండు కిలోల బెల్లం తీసుకొని బెల్లమును 2-3 లీటర్ల నీటిలో కరిగించి తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు



పులియనిచ్చి వేసే ఆరగంట ముందు ఈ మిశ్రమానికి వంద గ్రామాల తయాడికార్బ్(లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్ధవంతంగా కత్తెరపురుగును అరికట్ట వచ్చున్నారు. మొక్కజొన్నలో కాండం తొలిచే పురుగు కనిపిస్తే నివారణకు కార్బొఫ్యూరాన్ త్రీజీ గులికలను ఎకరాకు మూడు కిలోలు మొగిలో పడేవిధంగా వేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో స్టాక్ రాట్ (మైజాస్టాక్ రాట్) గమనిస్తే దీని నివారణకు బ్లీచింగ్ ఫోడర్ 800 గ్రాములు ఎకరాకు మొక్కలపై పడే విధంగా(ఫోలియార్ అప్లికేషన్) చేసుకోవాలి అలాగే నాలుగు కిలోల బ్లీచింగ్ ఫోడర్ నెలలే వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు టి.శ్రీనివాసరావు, కన్సల్‌టెంట్ జాతీయ ఆహర భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి పి.సారంగం, ఏవో టెక్నికల్ సీహెచ్ కృష్ణారెడ్డి, కృష్ణకుమార్, అశోక్ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు


*జనగామ టౌన్, మార్చి2 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, శనివారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4077మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3126 ఉండగా 3060మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 66మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1061మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1017మంది విద్యార్థులు హాజరు కాగా, 44మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4187మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4077మంది విద్యార్థులు హాజరు కాగా, 110మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 97.37శాతం మంది హాజరైనట్లు తెలిపారు. శనివారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ముస్లిం మైనార్టీ స్కూల్ జనగామ, నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జఫర్‌గడ్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, పాల కుర్తిలోని టీఎస్ డబ్ల్యుఆర్‌జెసీ కళాశాలలను, సందర్శించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి నట్లు తెలిపారు. కాగా, జఫర్గడ్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇద్దరు మాల్‌ప్రాక్టిస్ కింద బుక్ అయినట్లు తెలిపారు.

# నూతన జీపీ భవన నిర్మాణంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*దేవరుప్పుల, మార్చి2 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలంలోని రాంచంద్రాపురం, చౌడూరు, రాంబోజీ గూడెం గ్రామాలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నుంచి విడుదలైన నిధులు ఒక్కో గ్రామపంచాయతీకి రూ.20లక్షల చొప్పున నిర్మించనున్న కొత్త జీపీ భవనానికి శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈసందర్భంగా దేశానికి పల్లెలే పట్టుకొమ్మలన్న మహాత్ముడి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తున్నట్లు తెలిపారు. సీఎం గ్రామాలకు పెద్దపీట వేస్తున్నారని, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ ముందు కెళ్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్లశ్రీరాములు, ఎస్టీసెల్ అధ్య క్షులు భూక్య సజ్జన్‌నాయక్, పార్టీ అధ్యక్షులు కెత్వాల నర్సయ్య, భాస్కర్, మండల సీనియర్‌నాయకులు ఒడపల్లిరవి, తోటకూరి పాండుకృష్ణ, మాసం పల్లి మహేందర్, దావెర అనిల్, ఉమేష్, ప్రకాష్, నిఖిల్ పాల్గొన్నారు.



# పల్స్‌పోలియోకు ఏర్పాట్లు పూర్తి

*గూడూరు, మార్చి 2, ప్రభాతవార్త*

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేసే దిశగా వైద్యాధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసారు. మండలంలో మొత్తం 39 గ్రామపంచాయతీలు ఉండగా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ రెండు పిహెచ్‌సిల పరిధిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 42 బృందాలను ఏర్పాటు చేసారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలో 3541 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉండగా గూడూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన 29 కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కేంద్రాలకు తోడు ఒక మొబైల్ టీం, ఒక ట్రాన్సిట్ టీం కూడా పోలియో చుక్కలు వేసే ప్రక్రియ చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో 1198 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉండగా ఇందుకొరకు 11 కేంద్రాలు ఏర్పాటు చేసారు. పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగుతుందని, ఈనెల 3న నిర్థేశించిన కేంద్రాల్లో, ఆ తర్వాత రెండు రోజులు ఇంటింటికి వెళ్లి మిగిలిపోయిన వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఇందు కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఈ రెండు పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబులు తెలిపారు. పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు మండలవాసులు సహకరించాలని కోరారు.

## నాలుగు ఉద్యోగాలకు

# అర్హత సాధించిన సరిత

**నౌషాతండా లో నిరుపేద యువతీ రికార్డు**

**బానోతు సరితను అభినందించిన గ్రామస్థులు**

*ములుగు, మార్చి 2, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా ములుగు మండలంలోని నౌషాతండా గ్రామం నిరుపేద కుటంబానికి చెందిన బానోతు సరిత ఇకే సారి నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధించి రికార్డు సృష్టించింది. పేదరికాన్ని ఆర్థిక ఇబ్బందులను అధిగమించి కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ రెసిడెన్షియల్ ఉద్యోగ పరిక్షలో డిఎల్, పిజిటి, జెఎల్, టిజిటి ఉద్యోగాలకు అర్హత సాధించి చివరికి డిగ్రీ కళాశాల లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగాన్ని ఎంపిక చేసుకుని విధుల్లో చేరారు. ఆమె ఎంపిక పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన సరిత ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శవంతురాలుగా నిలిచారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనికీ చేసిన అదనపు కలెక్టర్

*కాటారం, మార్చి 2, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర జూనియర్ కలశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. శనివారం ఇంగ్లీష్ పేపర్-2 జరుగగా సెంటర్‌లో 168మంది విద్యార్తులకు గాను 165మంది విద్యార్తులు పరీక్షకు హజరైనట్లు సెంటర్ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ బాలకృష్ణ, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, ఏఎస్ఐ శివకుమార్ కలశాలను సందర్శించారు. పరీక్షలు ప్రశాంత వాతావారణంలో జరిగినట్లు తెలిపారు.

# అర్థశాస్త్ర విభాగంలో మహ్మద్ నదీమ్ అర్షద్ డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 2 ప్రభాతవార్త :*

కేయూ అర్థశాస్త్ర విభాగంలో మహ్మద్ నదీమ్ అర్షద్‌కు యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహా చారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ నదీమ్ అర్షద్ "ప్రాబ్లమ్స్ అండ్ ప్రాస్పెట్స్ ఆఫ్ కాటన్ మార్కెటింగ్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ స్టడీ" అనే అంశంపై ఆచార్య సురేష్‌లాల్ పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేశారు. డాక్టర్ నదీమ్ అర్షద్‌కు పలువురు అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

## మహిళా భద్రతకు ప్రధమ ప్రాధాన్యం : సిపి తరుణ్ జోషి



**బీబీనగర్, మార్చి 1 ప్రభాతవార్త :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీస్ స్టేషన్లల్లో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి సిపి తరుణ్ జోషి శనివారం బీబీనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, ప్రజలతో మమేకమై పని చేయాలన్నారు. బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా వాతావరణం కల్పించాలన్నారు. మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నివాదారణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్‌కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూం 8712662111 నంబర్‌కు గానీ, సంబంధిత అదికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజేష్ చంద్ర, భువనగిరి ఏసిపి, ఇతర పోలీసు అధికారులు తదితరులున్నారు.



## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** శనివారం మధ్యాహ్నం సూర్యాపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉనన దరఖాస్తులు వాటి వివరాలను తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడుగగా మొత్తం 322 పెండింగ్ ఫైల్స్ ఉన్నవని తహసిల్దార్ కలెక్టర్‌కి తెలిపారు. ధరణి దరఖాస్తులన్ని మార్చి 6వ తారీకు కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించబడిన ధరణి దరఖాస్తులు వివరాలు అట్టి రైతుకు మెసేజ్ వెళుతుందని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర పరిశీలనలో తహసిల్దార్‌లు, అధికారులు అడిగిన ధ్రువపత్రాలను రైతులు చూపించాలని ప్రజలు, అధికారులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు.

## స్ఫూర్తి ప్రదాత మాజీ స్పీకర్ దూదిళ్ల శ్రీపాదరావు

### సర్పంచ్ నుండి స్పీకర్‌గా ఎదిగిన మహానేత

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దూదిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను కలెక్టర్ కాన్ఫిరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్పి రాజేష్ మీనాతో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, శాసన సభ స్పీకర్‌గా అన్ని పార్టీల మద్దతుతో పదవిని అధిష్టించి ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారాన్ని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వివి అప్పారావు, డీఆర్‌డీఓ పీడీ మధుసూదన్ రాజు, డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్, జిఎం ఇండస్టిస్ సితారాం, డిఎస్‌ఓ మోహన్‌బాబు, టీఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

**ప్రభాతవార్త సూర్యాపేట:** విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక మారం కేతర్ రెడ్డి, జూనియర్ కళాశాలలో గల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని కేంద్రాల్లో పరీక్షల నిర్వహన ప్రశాంత వాతావరణంలో జరగాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగా హాజరుకానున్నారు. పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూయించాలని అలాగే కేంద్రాలలో సెల్ ఫోన్‌లు అనుమతి లేదని స్పష్టం చేశారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండలపరిధిలోని వర్ధమానిగూడెం, గుట్టిమడుగు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమంలో పాల్గొన్నారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా అదృష ్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగి ఉండాలని అన్నారు. తండా వాసులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను ఎల్లప్పుడు కలిగి ఉండాలని అలన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఏవీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు రవినాయక్, లాలునాయక్, మదు నాయక్, రుద్రమ ్మ, శ్రీను, మంగ్యనాయక్, కోట్ల జగదీష్, మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ శంకర్‌నాయక్, సత్తయ్య, వీరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డపై రాజకీయం తగదు

### పంటలు ఎండి పోతున్నాయి ముందు నీళ్లివ్వండి

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**శాలిగౌరారం ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చరిత్రలేని సీఎం రేవంత్ రెడ్డికి మేడిగడ్డపై రాజకీయం చేయడం తగదని, ఎండి పోతున్న పంటలకు ముందు నీళ్లివ్వాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కల్లూరి నాగరాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. మేడిగడ్డలో పిల్లర్లను కుంగినప్పుడు వాటిని బాధ్యతయుతంగా ప్రభుత్వం పూర్తిచేసి రైతాంగానికి నీళ్లను అందించాలని, అలా చేయకుండా కాలయాపన చేస్తూ కేసీఆర్‌పై నిందలు మోపడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన నాలుగున్నర ఏళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి 20 లక్షల ఎకరాలకు సాగు నీరందంచమన్నారు. మేడిగడ్డను సందర్శించామని, ఏదైనా పని చేసినప్పుడు చిన్న చిన్న తప్పిదాలు జరుగుతాయని, కాళేశ్వరం నిర్మాణం చేసిన అధికారులపైన కానీ, కాంట్రాక్టర్‌పైన గాని విచారణకు ఆదేశించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి,



కానీ పదేపదే కేసీఆర్‌పై మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. మేడిగడ్డపై ప్రజలకు వివరిస్తామని ప్రపంచంలోనే గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అయితగోని వెంకన్న గౌడ్, మామిడి సర్వయ్య, కట్టా వెంకటరెడ్డి, శేఖర్ బాబు, దుబ్బ వెంకన్న, గంట శంకర్, తాల్లూరి మురళి, దాసరి నథానియల్, కల్లూరి నాగరాజు, చంద్రమౌళి, గోదల సురేష్ రెడ్డి, చిర్రబోయిన శ్రీనివాస్, దాసరి వెంకన్న, మహేశ్వరం వెంకన్న, గణేష్ నంద, కల్లూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవ కేంద్రం ప్రారంభం




**పెన్‌పహాడ్, 2మార్చి , ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా గతంలో అందించిన ధరఖాస్తుల తప్పొప్పులను సరి చేయడం కోసం ధరఖాస్తు చేసుకొని లబ్దిదారులనుండి ధరఖాస్తులను స్వీకరించడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలనకు సంబందించిన సేవ కేంద్రాన్ని శనివారం ప్రారంభించినట్లు ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబందించి ధరఖాస్తులకు సంబందించిన తప్పొప్పులు ఉన్నా, పథకానికి సంబందించి ఎవరైనా ధరఖాస్తు చేయకపోతే మళ్లి కొత్తగా ధరఖాస్తు కూడా చేసుకోవడానికి సంబందించి ప్రజా పాలన సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ప్రజా పాలన సేవ కేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ బోనాల శ్రీనివాస్, ఎంపివో నరేష్, తదితరులు పాల్గొన్నారు.